# విలేఖరులు కావలెను

ప్రత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136


RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:268 | గురువారం ఏప్రిల్ 30, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## పసుపు జెండా పౌరుషం ఎప్పుడూ తగ్గలేదు: చంద్రబాబు




మంగళగిరి: బలమైన క్యాడర్ కలిగిన ఏకైక పార్టీ తెలుగు దేశం అని సీఎం చంద్రబాబు అన్నారు. తెదేపా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. "ఒక్క ఓటమితోనే రాజకీయ పార్టీలు చాపచుట్టేస్తున్నాయి. గెలిచినా.. ఓడినా.. సగర్వంగా ఎగిరే జెండా పసుపు జెండా. 44 ఏళ్లలో అనేక సంక్షోభాలు, సవాళ్లను చూశాం. పసుపు జెండా పౌరుషం ఎప్పుడూ తగ్గలేదు. 2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే వచ్చే ఎన్నికల్లో అధికంగా రావాలి"

## తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణ కార్యాచరణ వేగవంతం చేయాలి: రేవంత్



హైదరాబాద్: తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణ కార్యాచరణ వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రలో పెద్దగా ముంపు ప్రభావం ఉండదని అన్నారు. ఒకవేళ ముంపు వాటిల్లితే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ బ్యారేజ్‌పై అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టుపై రూ.11 వేల కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సీఎం సూచించారు.









# అంగన్‌వాడీలో 'మనీ ట్రాప్'!

## చిన్నారుల నోరు కొడుతున్న వైనం!

**రాప్తాడు, ఏప్రిల్ 29:** అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారులకు అందాల్సిన పౌష్టికాహారం అక్రమార్కుల పాలువుతోంది. అనంతపురం నగర సమీపంలోని రాప్తాడు మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ జి. సులోచనరెడ్డి సాగిస్తున్న అక్రమాలు ఇప్పుడు కలకలం రేపుతున్నాయి. ఉన్నతాధికారులను సైతం తన గుప్పిట్లో పెట్టుకుని, నిధుల మళ్ళింపునకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.







### పక్కదారి పడుతున్న పౌష్టికాహారం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను ఈమె తుంగలో తొక్కుతున్నట్లు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాలింతలకు, గర్భిణులకు అందాల్సిన ఇంటి రేషన్, బాలమృతం, కోడిగుడ్లు మరియు చిక్కిలను లబ్ధిదారులకు ఇవ్వకుండా అంగన్‌వాడీ టీచర్ అమ్ముకుంటున్నారని వారు ఆరోపిస్తున్నారు.

### అక్రమాల పర్వం ఇదీ:

వేరే గ్రామాల్లో ఉన్న పిల్లల పేర్లను జాబితాలో చేర్చడం.
బడికి వెళ్తున్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రానికి వస్తున్నట్లు తప్పుడు లెక్కలు చూపడం.
నకిలీ లబ్ధిదారుల పేరుతో పాలు, కోడిగుడ్లు, ఇతర సామగ్రిని పక్కదారి పట్టించి భారీగా సొమ్ము చేసుకోవడం.

### అధికారుల అండదండలు?

ఈ అక్రమాలపై గ్రామ సర్పంచ్‌తో సహా ప్రజలందరూ సంతకాలు చేసి జిల్లా కలెక్టర్ నిర్వహించే 'ప్రజా పరిష్కార వేదిక'లో ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. మండల స్థాయి పర్యవేక్షకులు మరియు సంబంధిత అధికారులు అంగన్‌వాడీ టీచర్ ఇచ్చే మామూళ్లకు ఆశపడి, ఆమె అక్రమాలకు వత్తాసు పలుకుతున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విచారణ జరపాలని కోరినప్పుడల్లా కాలయాపన చేస్తూ నిందితురాలిని కాపాడుతున్నారని వారు మండిపడుతున్నారు.

### బెదిరింపులకు పాల్పడుతున్న భర్త

ఒకవైపు అక్రమాలపై విచారణ జరపాలని బాధితులు పోరాడుతుంటే, మరోవైపు అంగన్‌వాడీ టీచర్ భర్త జి. ప్రసాద్ రెడ్డి ఫిర్యాదుదారులను ప్రత్యక్షంగా బెదిరిస్తున్నట్లు సమాచారం. "మీ అంతు చూస్తాను" అంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నా, శాంతిభద్రతల విభాగం గానీ, అంగన్‌వాడీ ఉన్నతాధికారులు గానీ స్పందించకపోవడం గమనార్హం.

### ఆందోళనకు సిద్ధమవుతున్న గ్రామస్థులు

స్థానిక అధికారులు స్పందించని పక్షంలో, ఈ వ్యవహారాన్ని రాష్ట్ర స్థాయి ఐ.సి.డి.ఎస్. కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాలని గ్రామస్థులు నిర్ణయించుకున్నారు. తక్షణమే సదరు టీచర్‌పై చర్యలు తీసుకోకపోతే, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని గ్రామస్తులు



హెచ్చరిస్తున్నారు.




# పార్టీ కోసం కష్టపడ్డవారికే పదవులు

- ప్రజలకోసం పాటుపడుతూ..పార్టీ కోసం కష్టపడాల్సిందే
- దేశంలో అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ టిడిపి
- పార్టీ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు లోకేశ్ విశేష కృషి
- సామాన్య మహిళా కార్యకర్తకు పొలిట్‌బ్యూరోలో స్థానం కల్పించాం
- వచ్చే ఎన్నికల్లో ఇప్పటికన్నా రెట్టింపు ఓట్లు రాబట్టుకునేలా కృషి

## ఎంత సీనియర్ అయినా పట్టించుకోను

### టిడిపి కార్యవర్గ ప్రమాణస్వీకారంలో చంద్రబాబు పిలుపు





తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, రాష్ట్ర పురోగతికి కృషి చేసిన వారికే పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని తెలుగుదేశం అధ్యక్షుడు , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సీనియారిటీ ఉంటే పదవులు రావని, సిన్సియార్టీతో పనులు చేసేవారిని ఆదరిస్తామని అన్నారు. తనకు అత్యంత దగ్గర వారైనా కప్పు కాఫీ ఇచ్చి పంపుతానే తప్ప, పార్టీ పదవులు అప్పగించి తప్పు చేయనని స్పష్టం చేశారు. తాను గుడ్డిగా ఎవరికీ బాధ్యతలు అప్పగించనని, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేవారినే ప్రోత్సహిస్తానని చంద్రబాబు నాయుడు తేల్చి చెప్పారు. బలమైన కేడర్ కలిగిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. దేశంలో టీడీపీలాగా క్రమశిక్షణ కలిగిన పార్టీ ఎక్కడా లేదని అభిప్రాయపడ్డారు. బుధవారం తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. మంగళగిరి పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీల సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగాచంద్రబాబు మాట్లాడుతూ..'కార్యకర్తే అధినేత అనే మన సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిద్దాం. లోకేష్ పార్టీలో ప్రక్షాళన తెచ్చి కార్యకర్తలకు బీమా కల్పించారు. ప్రతి పోలింగ్ బూత్‌లోనూ మనం బలపడాలి. వచ్చే ఎన్నికల్లో 2024లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ రావాలి. అన్ని సమీకరణలు చూసి కార్యవర్గాన్ని ఎంపిక చేశాం. సీనియారిటీ, సిన్సియారిటీ, కమిట్‌మెంట్ చూసి పదవులకు ఎంపిక చేశాం. 4 దశాబ్దాలుగా కమిటీలను నియమిస్తున్నాం. కానీ, ఇంతవరకు ఎప్పుడూ ఇంత కసరత్తు చేయలేదు. సీనియర్లను గౌరవిస్తూ కొత్తవారికి అవకాశం ఇచ్చాం. ఒక మండల పార్టీ నేతను పొలిట్ బ్యూరో మెంబర్‌ను చేశాం. సామాన్య కార్యకర్తలకు పార్టీలో పదవులొచ్చాయి' అని అన్నారు. ఒక్క ఓటమితోనే రాజకీయ పార్టీలు చాపచుట్టేస్తున్నాయి. గెలిచినా.. ఓడినా.. సగర్వంగా ఎగిరే జెండా పసుపు జెండా. 44 ఏళ్లలో అనేక సంక్షోభాలు, సవాళ్లను చూశాం. పసుపు జెండా పౌరుషం ఎప్పుడూ తగ్గలేదు. 2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే వచ్చే ఎన్నికల్లో అధికంగా రావాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తే అధినేత అనేది మన సిద్ధాంతం.. ఆచరణలో చేసి చూపించాం అని చంద్రబాబు అన్నారు. తెలుగు జాతి ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ కొనసాగుతుందని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలే అసలు బలం అని పేర్కొన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు ఎప్పుడూ మీసం మెలేస్తారని, ఎవరికీ తలవంచరని అన్నారు. నూతన కమిటీలను ఎన్నో వడపోతలు, వ్యూహాలతో ఏర్పాటు చేశామని చంద్రబాబు తెలిపారు. కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని కేవలం మాటలకే పరిమితం చేయకుండా విధానంగా మార్చుకున్నామని పేర్కొన్నారు. మహిళలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని, మహిళా బిల్లుకు పూర్తిగా మద్దతు ఇచ్చామని చెప్పారు. చదువుకున్న వారికి మంత్రి పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు చంద్రబాబు.. రామ్మోహన్ నాయుడు, శబరి, రాజేష్ వంటి యువ నాయకులను జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నారా లోకేష్ కీలక పాత్ర పోషించారని, ట్రైనింగ్ క్లాసులు నుంచి కార్యకర్తల సంక్షేమం వరకు సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. రాష్ట్రానికి 20 లక్షల ఉద్యోగాలు తీసుకురావాలనే లక్ష్యంతో లోకేష్ కృషి చేస్తున్నారని చంద్రబాబు తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీకి రావడానికి లోకేష్ కృషే కారణమని పేర్కొన్నారు. ఆయన సామర్థ్యాన్ని గుర్తించి వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించామని చెప్పారు. అది పదవి కాదని, అత్యున్నత బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో టీడీపీ బలం పెరగాలని, 2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్లకంటే మరింత ఎక్కువ ఓట్లు సాధించాలని పిలుపునిచ్చారు. గతంలో కార్యకర్తలు ఎదుర్కొన్న కష్టాలు తనకు గుర్తున్నాయని అన్నారు టీడీపీ అధినేత చంద్రబాబు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ కేంద్ర సహకారంతో గట్టెక్కిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఒక్కో అడుగు ముందుకు వేస్తూ వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని అన్నారు. నిలిచిపోయిన కేంద్ర పథకాలను పునరుద్ధరించామని, అప్పులను రీషెడ్యూల్ చేస్తున్నామని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని, ప్రజలకు వాట్సాప్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. గూగుల్ క్లౌడ్ ఏఐ డేటా సెంటర్ సహా పలు ఐటీ సంస్థలను తీసుకువచ్చి విశాఖపట్నాన్ని టెక్ నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.ప్రత్యర్థి పార్టీపై కూడా చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని నాశనం చేశారని, ఇప్పుడు కూడా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి నిధులు వస్తుంటే వాటిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఫేక్ ప్రచారంతో ప్రజల్లో అనుమానాలు కలిగించడంలో ప్రత్యర్థి పార్టీ ముందుంటుందని విమర్శించారు. అయితే ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, కుట్రలకు ఇక కాలం చెల్లిందని స్పష్టం చేశారు.

# తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి కార్యాచరణ

**150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రకు సమస్యరాదు**
**ముంపు వాటిల్లితే పరిహారానికి ప్రభుత్వం సిద్ధం**
**అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్**
**కిషన్‌రెడ్డితో మాట్లాడి మహారాష్ట్రను ఒప్పించాలి**
**ఉత్తమ్‌ను ఆదేశించిన సిఎం రేవంత్**



తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణ కార్యాచరణ వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రలో పెద్దగా ముంపు ప్రభావం ఉండదని సిఎం అన్నారు. ఒకవేళ ముంపు వాటిల్లితే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ బ్యారేజ్‌పై అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టుపై రూ.11 వేల కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సీఎం సూచించారు. ఇక్కడి నుంచి నీళ్లు తరలించడం సులవుగా ఉంటుందని అన్నారు. నీటి లభ్యత కూడా ఎక్కువేనని అన్నారు. అయితే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. తుమ్మడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించేందుకు భగీరథ ద్వారా ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆర్వీ అసోసియేట్స్, ఐఐటీ హైదరాబాద్ సమిష్టిగా నాలుగు ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుకు తెచ్చారని వివరించారు. ప్రతీ ప్రతిపాదనకు అయ్యే ఖర్చు, అనుకూల, ప్రతీ కూలతలపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన సమీక్షా సమావేశంలో దీనిపై సమగ్రంగా చర్చించినట్లు వెల్లడించారు. అధికారులు సూచించిన ప్రతిపాదనలను సిఎం పరిశీలించారని అన్నారు. మెడిగడ్డ, సుందిళ్ల, అన్నారం పునరుద్ధరణకు అవసరమైన పరీక్షలను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రతీ 1.5 మీటర్ల దూరంలో ఎస్పీటీ టెస్టులు నిర్వహించాలి. ప్రతీ మూడు మీటర్ల దూరంలో పెర్మిబిలిటీ టెస్టులు జరపాలి. బోర్లు వేస్తున్న సమయంలో రాయి వచ్చినప్పటికీ రాయి లోపటికి 5 మీటర్లు లోతుగా బోర్లు వెయ్యాలి. బ్యారేజ్ ల పునరుద్ధరణ కోసం నియమించిన సమన్వయ కమిటీ బ్యారేజ్‌లను సందర్శించి టైంలైన్‌ను ఫిక్స్ చేసుకోవాలి. డైరెక్టర్ క్షేత్ర స్థాయిలో ఉంటూ పునరుద్ధరణకు అవసరమైన పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలి. పునరుద్ధరణ కోసం జరుగుతున్న పురోగతి పనుల వివరాలను ఎప్పటికప్పుడు సమగ్రంగా సమాచారం అందించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఇరిగేషన్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమావేశం లో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు ఆ శాఖ అధికారులతో భేటీ అయ్యారు.

# ప్రభుత్వ పరమైన హైదరాబాద్ మెట్రో

**వందశాత్ షేర్ల బదిలీ పూర్తి**

హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వ పరమైంది. ఎల్ అండ్ టీతో షేర్ల కొనుగోలు ఒప్పందం ప్రక్రియ పూర్తయ్యింది. రూ.1,461.47 కోట్ల విలువైన వంద శాతం షేర్ల బదిలీ జరిగింది. ఈ ఒప్పందంపై హెచ్ఎంఆర్ఎల్ తరపున ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, ఎల్ అండ్ టీ లిమిటెడ్ తరపున డీకే సేన్, ఎల్అండ్‌టీ మెట్రోరైలు హైదరాబాద్ లిమిటెడ్ తరపున కేవీబీ రెడ్డి సంతకాలు చేశారు. వాస్తవంగా మార్చి 31ని మెట్రో స్వాధీన తేదీ అనుకున్నప్పటికీ.. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) నుంచి రుణం మంజూరు ఆలస్యం కావడంతో గడువును ఏప్రిల్ 30కి పొడిగించారు. ఎల్ అండ్ టీ, మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్ సంస్థ 2017 నవంబర్ నుంచి మూడు కారిడార్లలో మొత్తం 69 కిలోమీటర్ల నెట్‌వర్క్‌తో హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-ఎను నిర్వహిస్తోంది. మెట్రోలో ప్రస్తుతం రోజుకు సుమారు 4.50 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ఫేజ్-ఎను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో ఫేజ్-ఎ, ప్రతిపాదిత ఫేజ్-ఎఎ నెట్‌వర్క్ రూపకల్పన, పనులు, సేవల అమలు సులభతరమవుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.



# జైపూర్ ఎస్సైగా ఎల్. భూమేష్ బాధ్యతల స్వీకరణ,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 29,2026:**

జైపూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఎల్. భూమేష్, బుధవారం రోజున బాధ్యతలు స్వీకరించారు, జైపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న జి. రాజశేఖర్ చెన్నూర్ పట్టణ ఎస్ఐగా బదిలీ కావడం జరిగింది, జైపూర్ ఎస్సై ఎల్. భూమేష్, మాట్లాడుతూ జైపూర్ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందని, గంజాయి, పేకాట, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా కలవాలని, అన్నారు



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు,

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 29, 2026:





నిరుపేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి కేటాయించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండలం బావురావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ అర్హత కలిగి ఇందిరమ్మ ఇండ్లు రానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 100 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, మిగిలిన ఇండ్లు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. రహదారుల విస్తరణలో భాగంగా బావురావుపేట గ్రామం నుండి కత్తెరసాల వరకు 5 కోట్ల రూపాయలు, బావురావుపేట నుండి కాచనపల్లి వరకు 3 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని, త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో రహదారులు, మురుగు కాలువల అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నామని తెలిపారు. భూ నిర్వాసితులకు 26 కోట్ల రూపాయల నష్టపరిహారం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. బోర్ వెల్ ల ఏర్పాటు ద్వారా నీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో 300 బోర్ వెల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. చెన్నూరు పరిధిలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో దాదాపు 5 వేల 500 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని, ఈ విడతలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు చేపట్టిన నిర్మాణ పనులకు దశలవారీగా క్షేత్రస్థాయిలో పరిశీలించి బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. 2వ విడత కార్యక్రమాన్ని జూన్ మాసంలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆర్.టి.సి. కార్మికుల సమస్యలు పరిష్కరించి, వారి హక్కులను రక్షించేందుకు కమిటీ వేసి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు విదేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా జర్మన్ భాషను నేర్పించి ఉద్యోగ కల్పన దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. అంతకుముందు చెన్నూర్ మండల కేంద్రంలో గల శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్, తహసిల్దార్లు రాఘవేంద్రరావు, వనజ రెడ్డి లతో కలిసి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి చెన్నూరు మండల కేంద్రంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి,

- స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, పరిశీలకులు ఆర్.దశరథ్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 29, 2026:



ప్రత్యేక సమగ్ర ఓటర్ల జబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, మంచిర్యాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పరిశీలకులు ఆర్.దశరథ్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉప పాలనాధికారి చంద్రకళ లతో కలిసి అన్ని మండలాల తహసిల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, పరిశీలకులు ఆర్, దశరథ్, మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో మ్యాపింగ్ శాతాన్ని పెంపొందించడం అత్యవసరమని తెలిపారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 2002 ఓటర్ల జాబితాలు https://ceotelangana.nic.in, https://ceotelangana.nic.in, ఓటర్ సర్వీస్ పోర్టల్ https://voters.eci.gov.in, https://voters.eci.gov.in లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ పరిధిలో పని చేస్తున్న ఉద్యోగులు (రెగ్యులర్, ఒప్పంద, పొరుగు సేవలు, దినసరి, ఇతరులు), వారి కుటుంబ సభ్యులు తాము నమోదు చేయబడిన పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ స్థాయి అధికారులను సంప్రదించి 2002 ఓటర్ల జాబితాలో ఎన్నికల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, మరణించిన, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను గుర్తించి ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి వివరాలను ధ్రువీకరించి తొలగించాలని/ సవరించాలని తెలిపారు. ఒకే నియోజకవర్గంలో చిరునామా మార్చుకున్న ఓటర్లకు నోటీసులు జారీ చేసి సరైన చిరునామాలో ఓటు నమోదు చేయాలని, ఇతర నియోజకవర్గాలు మారిన ఓటర్లను ప్రస్తుత జాబితా నుండి తొలగించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో డబుల్ ఓటర్లను గుర్తించి తొలగించాలని, ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు దినపత్రికలు, స్థానిక ఛానల్లలో స్క్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల కృషికి ఫలితం -- కేజీబీవీ 100 శాతం విజయోత్సవం

- అక్షర 533 మార్కులతో టాప్ -- కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ
- 33 మంది పరీక్ష రాసి 33 మంది పాస్ -- కేజీబీవీ ఘనత
- ఎల్కతుర్తి కేజీబీవీ అద్భుత ఫలితాలు... పూర్తి ఉత్తీర్ణత
- ఎల్కతుర్తి కేజీబీవీ జిల్లా స్థాయిలో ఆదర్శంగా నిలిచింది.
- పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అనితా దేవి కృషికి ఫలితం

ఎల్కతుర్తి ఏప్రిల్ 29(జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం) పాఠశాల మరోసారి అద్భుత ఫలితాలను నమోదు చేసి ప్రఖ్యాతి గడించింది. 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి (ఎస్ ఎస్ సి) వార్షిక పరీక్షల్లో ఈ పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. ఈ పరీక్షలకు హాజరైన మొత్తం 33 మంది విద్యార్థినులు అందరూ విజయవంతంగా ఉత్తీర్ణులై పాఠశాల ఖ్యాతిని మరింత పెంచారు. ఇందులో బి అక్షర (533 మార్కులు) అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందగా, వి. మనులిఖ (510)మార్కులతో ద్వితీయ స్థానం, శ్రీజ (508), షైనీఏంజెల్ (502) సాధించారు. మిగతా విద్యార్థినులు కూడా మంచి మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అనితా దేవి మాట్లాడుతూ, విద్యార్థినుల కృషి, ఉపాధ్యాయురాళ్ల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం కలిసి ఈ విజయానికి కారణమయ్యాయని తెలిపారు. ప్రతీ విద్యార్థిని కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థినులను పూలమాలలతో సత్కరించి వారి విజయాన్ని కొనియాడారు. తల్లిదండ్రులు తమ పిల్లల విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అద్భుత ఫలితాలతో ఎల్కతుర్తి కేజీబీవీ పాఠశాల జిల్లాలో ఆదర్శంగా నిలిచింది.

## వల్లభాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మెరుగైన

- దగ్గు కావ్యశ్రీ (521) మండల ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ స్థానం

ఎల్కతుర్తి, ఏప్రిల్ 29 (జనసముద్రం)



దగ్గు కావ్యశ్రీ



అల్లా వైష్ణవి

2025-26 విద్యాసంవత్సరం పదవ తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వల్లభాపూర్ విద్యార్థులు ప్రతిభ కనబరచి మండలానికి గర్వకారణంగా నిలిచారు. ఈ ఫలితాల్లో భాగంగా పాఠశాలకు చెందిన విద్యార్థిని కుమారి దగ్గు కావ్యశ్రీ 521 మార్కులు సాధించి ఎల్కతుర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రథమ స్థానం సాధించింది. ఆమె సాధించిన ఈ ఘనత పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచడమే కాకుండా ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచింది. అదేవిధంగా అదే పాఠశాలకు చెందిన ఆళ్ల వైష్ణవి 518 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలలలో ద్వితీయ స్థానం పొందింది. ఇద్దరు విద్యార్థినులూ క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుని ఈ విజయాలను సాధించారని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రతిభ కనబరచగల సామర్థ్యం విద్యార్థుల్లో ఉందని, సరైన మార్గదర్శకత్వం, కృషి ఉంటే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయుల శ్రమ, తల్లిదండ్రుల సహకారం కూడా కీలకమని పేర్కొన్నారు. విద్యార్థిని కావ్యశ్రీను గ్రామ సర్పంచ్ శ్రీమతి పొనగంటి శ్వేత, ఉపసర్పంచ్ అంబాల అనిల్ కుమార్, పాఠశాల చైర్మన్ నీరజ ప్రత్యేకంగా అభినందించారు. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట స్వామి, పద్మలత, రమాదేవి, కల్యాణి, వెంకట సుహాసిని, శోభారాణి, ప్రేమ్ ప్రసాద్ రావు విద్యార్థులను అభినందిస్తూ, ఇలాంటి ఫలితాలు కొనసాగాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు కూడా ఈ విజయాన్ని ఆనందంగా స్వీకరించి విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుతోందని ఈ ఫలితాలు మరోసారి రుజువు చేస్తున్నాయని వారు అభిప్రాయపడ్డారు.

## గురుకులంలో మెరిసిన ఆణిముత్యం -- 10వ తరగతిలో 544 మార్కులు సాధించిన అమూల్య

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పినపాక మండలం ఏప్రిల్ 29:



సీతారాంపురం పంచాయతీ పరిధిలోని పెంటన్నగూడెం గ్రామానికి చెందిన గుమాసు అమూల్య పదో తరగతి పరీక్షల్లో 544 మార్కులు సాధించి ప్రతిభ చాటింది. టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎస్ (జి) పాఠశాల, పాల్వంచలో చదువుతున్న ఈ విద్యార్థిని మంచి ఫలితాలతో అందరి ప్రశంసలు అందుకుంటోంది. ప్రభుత్వ పాఠశాలలో చదివినా ప్రతిభకు అడ్డులేవని నిరూపణకష్టపడి చదివితే ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అద్భుత ఫలితాలు సాధించవచ్చని అమూల్య నిరూపించింది. క్రమశిక్షణ -- పట్టుదలే విజయానికి మూలంపట్టుదల, ఓపిక, క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచింది. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఫలించిందిఅమూల్య తల్లిదండ్రులు సీనియర్ రిపోర్టర్ గుమాస్ వెంకటేశ్వర్లు, కళావతి ప్రభుత్వ పాఠశాలలోనే చదివించడంతో ఈ విజయాన్ని అందుకుందని తెలిపారు. గ్రామానికి, పాఠశాలకు గౌరవం తీసుకొచ్చిన విద్యార్థినితన ప్రతిభతో గ్రామానికి, పాఠశాలకు, మండలానికి మంచి పేరు తెచ్చింది అమూల్య. అభినందనలు వెల్లువలా... గురువులు, సహచర విద్యార్థులు, బంధువులు, ప్రజాప్రతినిధులు, మండల ప్రజలు అమూల్యను అభినందిస్తూ ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మరింత విద్య కోసం సహాయం కోరిన తల్లిదండ్రులు అమూల్య ఇంకా ఉన్నత విద్య కొనసాగించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు విద్య ప్రాధాన్యం పెరిగిన ఈ రోజుల్లో, ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదివిన అమూల్య సాధించిన ఈ విజయం నిజంగా ప్రేరణాత్మకంగా నిలిచింది.

## డీజిల్ కొరతతో వ్యవసాయం కుదేలు -- సరఫరా పెంచాలీ

- రైతు రక్షణ సమితి డిమాండ్
- రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్

ఎల్కతుర్తి ఏప్రిల్ 29(జనసముద్రం)



హనుమకొండ జిల్లా లో తీవ్రంగా నెలకొన్న డీజిల్ కొరత కారణంగా వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతింటోంది. సాగు కాలంలో ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ యంత్రాలకు అవసరమైన డీజిల్ అందుబాటులో లేక రైతులు పనులు నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో రైతుల్లో ఆందోళన రోజురోజుకు పెరుగుతోంది. ఈ పరిస్థితిపై తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ తీవ్రంగా స్పందిస్తూ, "డీజిల్ లేకపోతే వ్యవసాయం ఎలా సాగుతుంది? రైతు ఎలా బతుకుతాడు?" అని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తూ తగినంత డీజిల్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నష్టాల్లో ఉన్న రైతులకు డీజిల్ కొరత మరొక పెద్ద దెబ్బగా మారిందని, ఈ పరిస్థితి కొనసాగితే పంటలే కాదు రైతుల భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరించారు. ప్రతి మండలంలో డీజిల్ సరఫరాను పెంచి, రైతులకు ఎలాంటి అంతరాయం లేకుండా వ్యవసాయ పనులు కొనసాగించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని పౌర సరఫరా శాఖ అధికారులను కోరారు. రైతు సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిగణించి వెంటనే పరిష్కారం చూపాలని తెలంగాణ రైతు రక్షణ సమితి తరఫున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుకిని సుధాకర్ రావు, అంబీరు శ్రీనివాస్, మాధవరావు, రవి కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల.ఉపాధ్యాయుల కృషి ఫలితం కేజీబీవీ 100శాతం విజయోత్సవం

- ఆలూరి సువిష్ణ 560 మార్కులతో టాప్
- 36 హాజరు 36 పాస్
- కేజీబీవీ గంగారం జిల్లా స్తాయిలో ఆదర్శం
- కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వంక సుజాత కృషి ఫలితం

మహబూబాబాద్ జిల్లా

ఏప్రిల్ 29 గంగారం మండలంలోని కేజీబీవీ బాలికల విద్యాలయం మరోసారి అద్భుత ఫలితాలను నమోదు చేసి ప్రఖ్యాతి గడించింది. 2025.2026 విద్యా సం.రానీకి సంబంధించి పదవ తరగతి పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. మొత్తం 36మంది విద్యార్థులు హాజరు కాగా 36 మంది ఉత్తీర్ణత సాధించారు. స్కూల్ టాప్ గా ఆలూరి సువిష్ణ 560 మార్కులు ద్వితీయ స్థానంలో కురుసం వర్షిణి 554. తృతీయ స్థానంలో మిట్టపల్లి ఝాన్సీ 549 మార్క్స్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్వో సుజాత మాట్లాడుతూ. విద్యార్థుల కృషి ఉపాధ్యాయుల అంకితభావం తల్లిదండ్రుల సహకారం కలిసి ఈ విజయానికి కారణమని తెలిపారు. ప్రతి విద్యార్థిని కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించి మెమోశీటోలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తెలుగు పద్మ మేడం. సవిత. సంజేవరానీ. యాకమ్మ. లక్ష్మి. వసంత. ప్రమీల పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్ ను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 29




కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడడం జరిగింది . విషయం తెలుసుకున్న గోలి శ్రీనివాస్ రెడ్డి సురేష్ గౌడ్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, మాజీ ఎంపీటీసీ నాగులు నాయక్, శ్రీను, రమేష్, రామకృష్ణ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో జిల్లా స్థాయిలో రాధిక స్కూల్ ప్రభంజనం.

జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 29.



LINGALA KALPITHA REDDY 586/600

పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డులో ఉన్న రాధిక కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. విద్యార్థిని లింగాల కల్పితా రెడ్డి 586/600 మార్కులు సాధించి జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. 42 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 100% ఉత్తీర్ణత సాధించడం విశేషం. వీరిలో 23 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించి మరోసారి మండలంలో రాధిక స్కూల్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మండలంతో పాటు జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించడం రాధిక స్కూల్కే సాధ్యమైందని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో పాఠశాల ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. కొత్త విద్యా విధానాలతో ప్రతి సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధిస్తున్నామని చెప్పారు. పాఠశాల డైరెక్టర్లు చింతకుంట జయసింహారెడ్డి, సంపత్ రెడ్డి, ప్రిన్సిపల్ సాజీవన్, ఇంచార్జ్ హిమబిందు, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు. అలాగే తల్లిదండ్రుల సహకారం కూడా ఈ విజయానికి కీలకమని పేర్కొన్నారు.

## పదో తరగతిలో రాణించిన సెయింట్ థామస్ (ఆల్టిట్యూడ్) విద్యార్థులు

- అల్టిట్యూడ్ విద్యార్థిఎన్. కృష్ణవేణి ప్రతిభ (546 మార్కులు)
- మండలంలో ద్వితీయ స్థానం
- ఎల్కతుర్తిలో విద్యార్థుల
- విజయం -- సెయింట్ థామస్ స్కూల్‌కు గౌరవం
- కృషి, క్రమశిక్షణకు నిదర్శనం -- సెయింట్ థామస్ ఫలితాలు
- మండలంలో మరోసారి సత్తా చాటిన సెయింట్ థామస్ హై స్కూల్
- విద్యార్థుల విజయంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



**ఎల్కతుర్తి, ఏప్రిల్ 29(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం పదో తరగతి ఫలితాల్లో సెయింట్ థామస్ ఆల్టిట్యూడ్ హై స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో విశేష ఫలితాలను సాధించారు. విద్యార్థులు కృషి, క్రమశిక్షణతో చదువులో ముందంజలో నిలిచి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారు.
ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని ఎన్. కృష్ణవేణి 546 మార్కులు సాధించి మండలంలో ద్వితీయ స్థానం సాధించడం ప్రత్యేకంగా నిలిచింది. ఆమె విజయం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.
ఈ విజయంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ పుస్కూరి కార్తిక రావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి శ్రమించిన ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడే తత్వం ఉంటేనే విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.
పాఠశాల ప్రిన్సిపల్ నవీన్ మాట్లాడుతూ ఈ ఫలితాలు విద్యార్థుల కృషికి నిదర్శనమని అన్నారు. వైస్ ప్రిన్సిపల్ లింగం మొగిలి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఉపాధ్యాయులు సరిత, లావణ్య, సురేష్, ఆశా బేగం, రమేష్, సరిత తదితరులు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థుల విజయంతో ప్రాంతంలో ఆనంద వాతావరణం నెలకొంది.

## జిల్లాలో ప్రథమ స్థానం సాధించిన ఎక్సలెంట్ విద్యార్థిని.






**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 29.**

**- 586 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన కె. యశ్విత.**

మణుగూరు ,బయ్యారం ,అశ్వాపురం ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ విద్యార్థులు 2026 మార్చి ఫలితాల్లో అత్యుత్తమమైన ప్రతిభ కనబరిచి తమకు తామే సాటి అని మరోసారి నిరూపించారు. ఫలితాల్లో కె యశ్విత 586/100 మార్కులతో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచారు. జి త్రిశాంత్, డి వి ఎస్ ఎన్ రాజు 578 మార్కులతో రెండు స్థానంలో నిలిచారు. వి జస్వంత్ 577, డి షణ్ముఖ ప్రియా 575, జె ధరణి ప్రియ , ఎన్ స్పందన, 572, టీ మేఘన ,ఏ హంసిక్ 571 బి జీవన్ 570 , 50%విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించి మెరుగైన ప్రతిభ కనబరిచి మరొకసారి తమకు తామే సాటి అని నిరూపించారు. విద్యార్థినీ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో పాఠశాలకు తల్లిదండ్రులకు గౌరవాన్ని చేకూర్చారు. ఈ సందర్భంగా ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్ , ఎండి ఖాదర్, ఎండి గబ్బర్, ముక్కు వెంకట నర్సారెడ్డి, ప్రిన్సిపల్ అంకం సురేష్, డైరెక్టర్ బండారు నరేంద్ర మాట్లాడుతూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ పేరుని జిల్లాలో జయభేరి మోగించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకొచ్చిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తల్లిదండ్రుల సహకారం విద్యార్థుల కృషితోపాటు విద్యార్థుల పట్ల నిస్వార్థ సేవతో పనిచేసే ఉపాధ్యాయుల వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయని అన్నారు. భవిష్యత్తులో కూడా ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జిల్లా , రాష్ట్రస్థాయిలో ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలి,

- మంచిర్యాల జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 29, 2026:**





సైబర్ మోసాలను అరికట్టేందుకు సైబర్ క్రైమ్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మంచిర్యాల జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు. బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశానికి ఎస్.ఐ. మధుసూదన్, కళాశాల ప్రిన్సిపల్ కె. సుజాత, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆనంద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు సైబర్ నేరాల రకాలు, రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆన్లైన్ లో సురక్షితంగా ఉండే విధానాలను తెలుసుకొని ఉండాలని అన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి అత్యవసర సహాయం కోసం సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నం.1930, పిల్లల సమస్యల కోసం చైల్డ్ హెల్ప్ లైన్ నం.1098 లో సంప్రదించవచ్చని తెలిపారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, సందేశాలు, లింక్ లతో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకులంలో మెరిసిన మండల విద్యార్థిని

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 29.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, సీతారాంపురం పంచాయతీ పరిధిలోని పెంటన్నగూడెం గ్రామానికి చెందిన గుమాసు అమూల్య పదో తరగతి పరీక్షల్లో 544 మార్కులు సాధించి ప్రతిభ చాటింది. టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎస్ (జి) పాఠశాల పాల్వంచలో చదువుతున్న ఈ విద్యార్థిని పేదరికం జయించి, తల్లిదండ్రుల నమ్మకాన్ని మంచి ఫలితాల సాధనతో గ్రామ ప్రజలను, కుటుంబ సభ్యులను ఆనందపరిచింది. మండల ప్రజల అందరి ప్రశంసలు అందుకుంటోంది. ప్రభుత్వ పాఠశాలలో చదివినా ప్రతిభకు అడ్డులేదని నిరూపించడమే కాకుండా,కష్టపడి చదివితే ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అద్భుత ఫలితాలు సాధించవచ్చని అమూల్య నిరూపించింది .క్రమశిక్షణ -- పట్టుదలే విజయానికి మూలం పట్టుదల, ఓపికతో చదివి మంచి మార్కులు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచింది.అమూల్య తల్లిదండ్రులు గుమాస్ వెంకటేశ్వర్లు, కళావతి తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ప్రభుత్వ పాఠశాలలోనే చదివించడంతో ఈ విజయాన్ని అందుకుందని తెలిపారు. గురువులు, సహచర విద్యార్థులు, బంధువులు, ప్రజాప్రతినిధులు, మండల ప్రజలు అమూల్యను అభినందిస్తూ ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.అమూల్య ఉన్నత విద్య కొనసాగించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. గురుకుల పాఠశాలలో చదివిన అమూల్య సాధించిన ఈ విజయం మండల విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచింది.

## ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అశ్వాపురం ఏప్రిల్ 29:**





అశ్వాపురం మండలంలోని మల్లెల మడుగు గ్రామపంచాయతీ పరిధిలో మేకల శ్యామల యాకోబు దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని గృహప్రవేశాన్ని శుభాకాంక్షలతో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా అర్హులైన కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసం కల్పిస్తున్నామని తెలిపారు. గృహ యజమాని మేకల శ్యామల కు మరియు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సూర్య ప్రకాష్, ఎంపీడీవో ముత్యాలరావు, ఏ డి ఈ మణిదీప్, కార్యదర్శి జ్యోతి రెడ్డి, మల్లెల మడుగు సర్పంచ్ మచ్చ నరసింహారావు, ఎస్సై రాజేష్, పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,గాదె కేశవరెడ్డి , ఓరుగంటి రమేష్ బాబు , తుక్కాని మధుసూదన్ రెడ్డి , కొండాబత్తుల ఉపేందర్ , తూము వీరరాఘవులు , బరాజు సంపత్ , బేతం రామకృష్ణ , ఆవుల రవి , పాడి ప్రదీప్ రెడ్డి , బచ్చు వెంకటరమణ , లంకమల్ల కొండలరావు , రాగం మల్లయ్య , చెంచల రాము , మానాది వెంకన్న , రామిడి సాంబారెడ్డి , గుర్రం చెన్నయ్య , గొల్లపల్లి నరేష్ , వేముల విజయ్ కుటుంబ సభ్యులు మేకల రవి వర్మ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక పంట దిగుబడి సాధించేందుకు రైతులు మెలకువలు పాటించాలి,





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 29, 2026: మంచిర్యాల**
జిల్లాలో వ్యవసాయ సాగులో అధిక పంట దిగుబడి సాధించేందుకు రైతులు మెలకువలు పాటించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జిల్లాలో సన్నరకం వడ్ల సాగుపై రైతులు దృష్టి సారించేలా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు. రైతులకు పంట సాగులో అవసరమైన మెలకువలు, సూచనలు అందించాలని, నాణ్యమైన పంట దిగుబడి సాధించేలా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి బోనస్ అందిస్తున్నందున రైతులకు ఆర్థిక లాభం చేకూరేలా వచ్చే వానాకాలం సీజన్ లో సన్న రకం వడ్లను సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలో దాదాపు 1 లక్ష 57 లక్షల ఎకరాలలో అంచనా పంట సాగు విస్తీర్ణం గుర్తించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలకు రైతులు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకువచ్చినట్లైతే ఎలాంటి కోతలు లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు అవసరమైన ప్యాడి క్లీనర్లు, కొనుగోలు కేంద్రాలలో తూకం యంత్రాలు, రైతులకు త్రాగునీరు, నీడ ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు లబ్ధి చేకూరేలా పంట సాగు చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి ఫలితాలు 2026 -- 100% ఉత్తీర్ణత, అందరికీ డిస్టింక్షన్

**మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 29**





మహాబూబబాద్ పట్టణ పరిధిలో గీతాంజలి హైస్కూల్విడుదలైన తెలంగాణ రాష్ట్ర 10వ తరగతి ఎస్ ఎస్ సి ఫలితాలలో గీతాంజలి హైస్కూల్, మహబూబాబాద్ విద్యార్థులు 100% ఉత్తీర్ణతతో అద్భుతమైన ఫలితాలు సాధించారు.మొత్తం విద్యార్థులు: 19 అందరూ 500 మార్కులకు పైగా సాధించి డిస్టింక్షన్‌లో ఉత్తీర్ణులయ్యారు.మా పాఠశాల టాపర్లు.ప్రథమ స్థానం: అలేఖ్య 578/600 ద్వితీయ స్థానం: జి. అస్మిత.566 తృతీయ స్థానం: గౌరీ ప్రియ.565వీరితో పాటు చిన్ని 562జి. మణి చౌహాన్,560 ఇ. జ్వలిత, 559జి. మంజునాథ్, 559వి. చైత్ర,557 సైఫ్ ఉల్ అర్మాన్ 556మరియు మిగిలిన విద్యార్థులందరూ ప్రతిభ కనబరిచారు.గీతాంజలి గ్రూప్ డైరెక్టర్ కోన కంచర్ల రామకృష్ణ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.మా పిల్లల ఈ గొప్ప విజయాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాను. మీ ఉజ్వల భవిష్యత్తుకు మ ఆశీస్సులు. మంచి కోర్సులు ఎంచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి అని పేర్కొన్నారు.మా 10వ తరగతి 19 మందే అయినా ఫలితం అద్భుతం. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల కృషి వల్లే ఇది సాధ్యమైంది అని అభినందించారు.

## ఎండల్లో ట్రాఫిక్ సిబ్బందికి ఊరట కూలింగ్ సిస్టమ్ ఏర్పాటు, మిల్టన్ ఫ్లాస్క్,కూలింగ్ గాగుల్స్ పంపిణీ

**మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 29**




మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆధ్వర్యంలో నెహ్రూ సెంటర్ ఎండాకాలం ట్రాఫిక్ పోస్ట్ వద్ద ట్రాఫిక్ సిబ్బందికి శ్రేయస్సు దృష్ట్యా ట్రాఫిక్ పోస్ట్‌లో వాటర్ మిస్ట్ స్ప్రింక్లర్స్ ఆధారిత కూలింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సిస్టమ్ ద్వారా నీటి మిస్ట్ రూపంలో చల్లదనం కలిగించడంతో, మండుతున్న ఎండల్లో విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి తక్షణ ఉపశమనం కలుగుతుంది.
అలాగే ట్రాఫిక్ సిబ్బందికి మిల్టన్ వాటర్ ఫ్లాస్క్ మరియు కూలింగ్ గాగుల్స్‌ను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం తీవ్ర ఎండల్లోనూ అంకితభావంతో పనిచేస్తున్న ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్యం కాపాడటం పోలీస్ శాఖ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. వేసవి కాలంలో హీట్ స్ట్రోక్, డీహైడ్రేషన్ వంటి సమస్యలను నివారించేందుకు జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేసారు.
ఈ కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ సిబ్బందిలో ఉత్సాహం పెంపొందడంతో పాటు, విధుల పట్ల మరింత నిబద్ధత పెరుగుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతిరావు, టౌన్ సీఐ మహేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్.ఐ అరుణ్ కుమార్, ట్రాఫిక్ సిబ్బంది రాంచంద్రు, భాస్కర్, పాపాలల్ వెంకన్న, రామకృష్ణ, మోహన్,పాల్గొన్నారు.

## గంగారం ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు 100 శాతం ఉత్తీర్ణత

**టాపర్ పులుసం ఉదయ శ్రీ 532 మార్కులు**

**మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మండలం.ఏప్రిల్ 29**





గంగారం మండలంలోని ఆశ్రమ పాఠశాలలో ఈ రోజు విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.మొత్తం 27 మంది విద్యార్థులు హాజరు కాగా 27 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.పాఠశాల టాపర్ గా పులుసం ఉదయ శ్రీ 532 మార్కులు సాధించింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుల కల్తీ కాంతారావు.పాఠశాల డిప్యూటీ వార్డెన్ సువర్ణపాక పాపారావు మాట్లాడుతూ.విద్యార్థుల కృషి ఉపాధ్యాయుల అంకితభావం తల్లిదండ్రుల సహకారం కలిసి ఈ విజయానికి కారణమని తెలిపారు.ప్రతి విద్యార్థిని కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు.

## శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 29 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి బుధవారం రాజమండ్రి వాస్తవ్యులు జొన్నాదుల రామారావు కుటుంబ సభ్యులు రూ.1,00,116/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఏఈవో మెట్టపల్లి దుర్గారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# గురువుగా మారి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న సంపత్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు

- ఆదర్శ గురువుగా ఎదిగిన సంపత్ కుమార్‌కు శుభాభినందనలు
- సహపాఠి నుంచి గురువుగా... సంపత్ కుమార్ ప్రస్థానానికి అభినందనలు
- 87--88 బ్యాచ్ ఐక్యతకు గర్వకారణం సంపత్ కుమార్
- విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శి సంపత్ కుమార్
- బ్యాచ్‌ను కుటుంబంలా కలిపిన నాయకుడు సంపత్ కుమార్
- మిత్రుడిగా అందరి మనసులు



గెలిచిన సంపత్ కుమార్

**ఎల్కతుర్తి ఏప్రిల్ 29(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాలపూర్ గ్రామానికి చెందిన 1987--88 ఎస్ఎస్సీ బ్యాచ్ విద్యార్థులు తమ సహచరి ప్రస్తుతం ఆదర్శ ఉపాధ్యాయుడిగా పేరుపొందిన మంగలపల్లి సంపత్ కుమార్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి దశలో సహపాఠిగా అందరితో కలిసి చదువుకున్న సంపత్ కుమార్ గురువుగా మారి అనేక మంది విద్యార్థుల జీవితాలను మలుస్తూ, వారికి మార్గదర్శకుడిగా నిలుస్తున్నారు. ఆయన జ్ఞానం, కృషి, అంకితభావం ద్వారా విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంచుతూ, వారి భవిష్యత్తును ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో విశేష పాత్ర పోషిస్తున్నారు. ఒకప్పుడు సహచర విద్యార్థిగా ఉన్న ఆయన, ఇప్పుడు సమాజానికి సేవ చేస్తున్న ఆదర్శ ఉపాధ్యాయుడిగా నిలవడం తమ బ్యాచ్‌కు గర్వకారణమని సహపాఠులు పేర్కొన్నారు. ముఖ్యంగా 1987--88 బ్యాచ్‌కు చెందిన సుమారు 85 మంది విద్యార్థులను ఒక కుటుంబంలా కలిపి ఉంచడంలో సంపత్ కుమార్ నాయకత్వం ఎంతో ప్రశంసనీయం. ప్రతి సంవత్సరం ఆయన ఆధ్వర్యంలో నిర్వహించే గెట్ టుగెదర్ కార్యక్రమాలు పాత జ్ఞాపకాలను తడిమి చూసే వేదికగా నిలుస్తున్నాయి. ఈ సమావేశాల ద్వారా బ్యాచ్ సభ్యుల మధ్య స్నేహబంధం మరింత బలపడుతుందని వారు తెలిపారు. ఇంతకాలం బ్యాచ్ ఐక్యంగా కొనసాగడానికి సంపత్ కుమార్ గారు చేసిన కృషి అమూల్యమని అన్నారు.
ముందుండి నడిపించే టీం లీడర్‌గా ఆయనలో ఉన్న నాయకత్వ లక్షణాలు, అందరినీ కలుపుకుని వెళ్లే మనసు ప్రత్యేకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో బ్యాచ్‌ను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 1987--88 ఎస్ఎస్సీ బ్యాచ్ క్లాస్మేట్స్ ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా, విజయాలతో నిండిన దీర్ఘాయుష్షు పొందాలని సహపాఠులు మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ, మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ధాన్యం కొనుగోళ్ల లో వేగం పెంచండి, రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి,

- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్,

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 29**
మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ సీరోలు మండలం ఉప్పరిగూడెం, కాంపల్లి, కురవి మండలలో కొనసాగుతున్న దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు, జిల్లా వ్యాప్తంగా సహకార శాఖ 150, ఐకెపి 50, గిరిజన కార్పొరేషన్ 8, మెప్మా 1, శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొత్తం ( 209 ) కేంద్రాల నుండి రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సేకరించడం జరుగుతుందని, ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 3934.860 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు,అకాల వర్షాలు రానున్న నేపథ్యంలో రైతులను అప్రమత్తం చేయాలని టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని కొనుగోలు చేసిన



ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు ప్రభుత్వం సూచించిన ప్రకారం మ్యాచర్ వచ్చే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని, ధాన్యం కేంద్రాల వద్ద త్రాగునీరు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, రవాణా చేయు విషయంలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాహనాలను సిద్ధం చేయాలని, గన్ని సంచులు, మ్యాచ్చర్ మిషన్లు, ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్లు, టెంట్లు, చేర్లు, తదితర అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు,



కొనుగోళ్లు చేసిన దాన్యంకు సంబంధించి రైతుల ఖాతా వివరాలను సేకరించి ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా పడే విధంగా సంబంధిత సెంటర్ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,ఈ పర్యటనలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, సివిల్ సప్లై అధికారి రమేష్, మేనేజర్ సివిల్ సప్లై నరసింహారావు, సంబంధిత నిర్వాహకులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన మేడే వేడుకలు నిర్వహించాలి:

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా పిలుపు
- కార్మిక హక్కుల కోసం పోరాటమే మార్గం: సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ.
- నాలుగు లేబర్ కోడ్ల రద్దు వరకు ఉద్యమం కొనసాగాలి.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 29**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య



కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం ఉత్సాహంగా సాగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మే 1న జరగనున్న 140వ మేడే దినోత్సవాన్ని ప్రతి గ్రామం, పట్టణంలోని ప్రతి వాడలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గ పోరాటాలకు ప్రతీకగా నిలిచిన చికాగో అమర వీరుల స్ఫూర్తితో ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ చట్టాలు పెద్ద కార్పొరేట్ సంస్థలకు, మల్టీ నేషనల్ కంపెనీలకు అనుకూలంగా రూపొందించబడ్డాయని, కార్మిక వర్గానికి నష్టం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కోడ్లను రద్దు చేసే వరకు నిరంతర పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ అంశాలపై స్పందిస్తూ, ఇరాన్‌పై అమెరికా--ఇజ్రాయెల్ చర్యలను ఆయన ఖండించారు. సామ్రాజ్యవాద ధోరణులను అరికట్టాలని, ప్రపంచ శాంతి కాపాడాలని కోరారు. దేశ పాలక వర్గాలు మతాన్ని ఉపయోగించి ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య, పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి శారు కవిత, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్, ఇరువు నాగయ్య, సట్ల యాదయ్య, గణేష్, బావన ఋషి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో మేడేను విజయవంతం చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# పదవ తరగతి ఫలితాలలో 99 శాతం ఉత్తీర్ణత సాదించిన గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల మరియు వసతి గృహాల విద్యార్ధిని విద్యార్థులు

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్.29**
మహబూబాబాద్, జిల్లా లో
పదవ తరగతి ఫలితాలలో 99% ఉత్తీర్ణతతో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల మరియు వసతి గృహాల విద్యార్థిని విద్యార్థులు సాదించారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టర్ కి గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దేశిరామ్ నాయక్ తమ శాఖ ఉద్యోగులతో మర్యాదపూర్వకంగా కలిసి పదో తరగతి ఫలితాలను గురించి తెలియజేసి పుష్పగుచ్ఛాన్ని అందించారు.
ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు మరియు బెస్ట్ అవైలెబుల్ పాఠశాలల నుండి మొత్తం 926 మంది పరీక్ష



రాయగ 916 ఉత్తీర్ణత సాధించడం జరిగింది. ఈ మంచి ఫలితాలను సాధించడం కృషిచేసిన ప్రధానోపాధ్యాయులకు , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు డిప్యూటీ వార్డులకు, పిఎంఆర్సి సిబ్బందికి మరియు విద్యార్థి విద్యార్థులకు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దేశిరామ్ నాయక్ అభినందించడం జరిగింది. 18 ఆశ్రమ పాఠశాలలో 13 ఆశ్రమ పాఠశాలలు 100 శాతం, 5 వసతి గృహాలలో 3 వసతి గృహాలకు 100 శాతం ఫలితాలు సాధించడం జరిగింది. అత్యధిక మార్కులు ఆశ్రమ బాలుర పాఠశాల మహబూబాబాద్ నుండి లాలావత్ ప్రశాంత్ 565 మార్కులు, ఆశ్రమ బాలికల పాఠశాల మహబూబాబాద్ నుండి ధారవత్ త్రిష 563 మార్కులు, ఏర్ల షైనీ 562 మార్కులు సాధించి మొదటి మూడు స్థానాలలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో ఉపేందర్, ఏ సి ఎం ఓ రాములు, జి సి డి ఓవిజయ, డి ఆర్ పి శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు కిషన్, నరసయ్య మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలవరంలో సందడిగా 'ఓనీల' పండుగ, చిన్నారులకు ఆశీర్వాదం వేడుకకు ప్రత్యేక ఆకర్షణ

- ముఖ్య అతిథిగా శాప్ డైరెక్టర్ కొవ్వాసు.జగదీశ్వరి

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఏప్రియల్ 29,**
ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం, పోలవరం మండలంలో ఓనీల (లంగా-ఓణీ) శుభకార్యం అత్యంత వైభవంగా జరిగింది. డిప్యూటీ ఎంపీడీవో విజయ్ కుమారి, రఫీ దంపతుల కుమార్తెల వేడుకకు విశేష ఆహ్వానం లభించింది, ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు.జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఆమె రాకతో వేడుక ప్రాంగణంలో కొత్త ఉత్సాహం, సందడి నెలకొంది, చిన్నారులతో సాన్నిహిత్యంగా



మాట్లాడి వారి ముచ్చట్లు తెలుసుకున్నారు, నూతన వస్త్రాలు ధరించిన చిన్నారులకు ఆశీర్వాదాలు అందజేశారు,కుటుంబ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు, పిల్లల భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను ఉత్సాహంగా నిర్వహించారు, చిన్నారుల చిరునవ్వులు, పెద్దల దీవనల మధ్య కార్యక్రమం ఘనంగా ముగిసింది.

# పదో తరగతి ఫలితాల్లో జిల్లా టాపర్ ఉమ్మ గాని రిషిత

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 29**
మహబూబాబాద్ ప్రకటించిన పదవ తరగతి 2026 ఫలితాల్లో మహబూబాబాద్ పట్టణానికి చెందిన డాక్టర్ ఉమ్మగాని అరుణ్, కుమార్ అనిత, ల కుమార్తె రిషిత డిస్టిక్ టాపు స్కోరు మార్కులు 600కు 589 సాధించి జిల్లా టాపర్గా నిలిచింది ర్యాంకు సాధించినందుకు ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు మరియు గౌతమి జూనియర్ కాలేజ్ డైరెక్టర్ సంధ్యారాణి, శ్రీ చైతన్య యాజమాన్యం మరియు స్కూల్ అధ్యాపకులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అభినందనలు తెలిపారు





# తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా ప్రమాణ స్వీకారం చేసిన అంకెం ఇందిరా ప్రియదర్శిని



**మైలవరం ఏప్రిల్ 29, జన సముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**
మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నేటి ఉదయం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో జరిగిన పార్టీ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు కమిటీ లో చేత ప్రమాణం చేయించగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా అంకెం ఇందిరా ప్రియదర్శిని మిగిలిన కార్యవర్గ సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు, ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి



తారక రామారావు గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం పలువురు ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు, పార్టీ నాయకులను ఇందిరా కలిశారు, పార్టీ తన మీద ఉంచిన విశ్వాసాన్ని, నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు

# గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఏప్రియల్ 29/ జనసముద్రం న్యూస్**
స్థానిక శాఖ గ్రంథాలయంలో బుధవారం రెండో రోజు వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు జి. అశోక్ హాజరై, విద్యార్థులతో కలిసి 'సరస్వతి నమస్తుభ్యం' గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు గ్రంథాలయాల ప్రాముఖ్యతను, జూన్ 6 వరకు జరిగే ఈ వేసవి శిబిరాల ఉపయోగాలను వివరించారు. గ్రంథ పాలకుడు టి. అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 'ఏడు చేపల కథ' వినిపించి, పుస్తక పఠనం చేయించారు.



విద్యార్థినులు జి. భవ్య, జి. రాధ, ఎం. స్వాతి 'దొరలు దోచిన' పద్యాన్ని, వందేమాతరం గేయాన్ని ఆలపించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు, చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. గ్రంథాలయాల్లో ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని మండలంలోని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# మైలవరం గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం.





**మైలవరంఏప్రిల్ 29 జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**
ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం స్థానిక గ్రంథాలయంలో మైలవరంలోనివేసవి శిక్షణ శిబిరంలో భాగంగా ది. 29.04.2026న మైలవరం శాఖ గ్రంథాలయం నందు విద్యార్థుని, విద్యార్థులకు విశ్రాంతి ఉపాధ్యాయులు సురేష్ బాబు గారు గణిత శాస్రంలో సంఖ్యలు, కూడికలు, తీసివేతలు,అంశల గురించి వివరించడం జరిగింది సంఖ్యల్లో, తీసివేత ప్రక్రియలో పాటించవలసిన విధానం. ప్రతి సంఖ్య దాని ఎడమ స్థాననికి 10 రేట్లు తక్కువగా ఉంటుంది అని వివరించడం జరిగింది. తదుపరి కథలు చదివించి చెప్పించడమైనది. చెస్, క్యారమ్స్ ఆటలు ఆడించడమైనది.
ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# చల్లని ద్రాక్ష రసం పంపిణీ



**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఏప్రియల్ 29/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద బుధవారం గంగాధర్ ఆటో ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో సుమారు 500 మందికి ద్రాక్ష రసాన్ని పంపిణీ చేశారు. ఎండల దృష్ట్యా ప్రయాణికులకు, ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుర్రాల స్వామి పాల్గొన్ని ప్రారంభించగా, జామి రాంబాబు, పసలపూడి పండు, కొత్తపల్లి శ్రీను, కొల్లి నగేష్, రమేష్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ‘మైసా’ కోసం రష్మిక రిస్క్.. 80 అడుగుల ఎత్తు నుంచి జంప్




పాత్ర కోసం ఎంత రిస్క్ అయినా తీసుకునే కథానాయికల్లో రష్మిక ముందు వరుసలో ఉంటారు. తాజాగా ఆమె మరోసారి నటనపై తనకున్న నిబద్ధతను చాటుకున్నారు. తాను నటిస్తోన్న ‘మైసా’ కోసం మునుపెన్నడూ లేనివిధంగా కష్టపడుతున్నారు. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రంలో రష్మిక గోండు తెగకు చెందిన మహిళగా కనిపించనున్నారు. ఈ సినిమా కోసం ఆమె చేసిన సవాలుతో కూడిన స్టంట్స్ గురించి ‘మైసా’ డైరెక్టర్ రవీంద్ర పుల్లె తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.“రష్మిక పోషిస్తున్న పాత్ర పేరు ‘మైసా’. చాలా ప్రభావవంతమైన పాత్ర. ఆమె ప్రదర్శించే కోపం, ఆవేశం ఈ సినిమాకు హైలైట్. ఇటీవలే కేరళలోని అతిరపల్లి జలపాతం వద్ద ఒక క్లిష్టమైన యాక్షన్ సీన్ చిత్రీకరించాం. రష్మిక డూప్ లేకుండా 80 అడుగుల ఎత్తు నుంచి దూకారు. ఆ సమయంలో ఆమె చేతులకు, కాళ్లకు గాయాలయ్యాయి. అయినా విరామం తీసుకోకుండా షూటింగ్‌లో పాల్గొన్నారు. ఆమె నిబద్ధత చూసి చిత్రబృందమంతా ఆశ్చర్యపోయింది” అని తెలిపారు.ఈ చిత్రం కోసం అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ కెచా ఖంపక్డీ ఆధ్వర్యంలో రష్మిక శిక్షణ పొందినట్లు డైరెక్టర్ వెల్లడించారు. బ్యాంకాక్‌లో వారం రోజుల పాటు ప్రతిరోజూ 8 గంటల పాటు కఠినమైన యుద్ధ విద్యలను నేర్చుకున్నట్లు తెలిపారు. మార్షల్ ఆర్ట్స్, గిరిజన పోరాట పద్ధతులను కలిపి ఈ సినిమా కోసం ఓ కొత్తతరహా యాక్షన్ శైలిని డిజైన్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## కొత్త మార్కెట్‌పై వారణాసి గురి!



అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి తన సినిమాలతో పాన్ ఇండియా సహా... మరెన్నో సరికొత్త మార్కెట్లకి దారి వేశారు. ఆ దారి తెలుగు సినిమాలకు గత కొన్నేళ్లుగా రాచబాటగా మారింది. ‘బాహుబలి’ సినిమాల తర్వాత జపాన్ సహా ఎన్నో దేశాల్లో తెలుగు సినిమా గురించి మరింత గట్టిగా మాట్లాడుకుంటున్నారు. ఇక ఉత్తర అమెరికా మార్కెట్‌లో అయితే మన సినిమాలు ముందు నుంచీ దుమ్ము రేపుతున్నాయి. మిలియన్లకొద్దీ వసూళ్లు అక్కడ నుంచి సాధిస్తుంటాయి. ‘వారణాసి’ సినిమాతో మరిన్ని కొత్త మార్కెట్లనీ కొల్లగొట్టాలనే ప్రణాళికల్ని ఆ చిత్రబృందం సిద్ధం చేసింది. ముఖ్యంగా దక్షిణ అమెరికాతోపాటు, లాటిన్ అమెరికా దేశాల మార్కెట్‌పైన గురిపెట్టినట్టు తెలుస్తోంది. ‘వారణాసి’ కథ కూడా పలు దేశాల్లో ముడిపడినది కావడం, కథానాయకుడు ప్రపంచాన్ని చుట్టే సాహసికుడు కావడంతో... మరిన్ని కొత్త దేశాలకు, కొత్త మార్కెట్లకీ ఈ సినిమాని తీసుకెళ్లాలనే ప్రణాళికలతో ‘వారణాసి’ బృందం ఉంది. అందులో భాగంగానే ఇటీవల మెక్సికోలో జరిగిన కామిక్ కాన్‌లో సినిమాని ప్రచారం చేశారు. రాజమౌళి వీడియో సందేశంతోపాటు, ‘వారణాసి’ తెరవెనక సన్నివేశాల్ని అందులో ప్రదర్శించారు. తదుపరి బ్రెజిల్‌తోపాటు మరిన్ని దేశాల్లోనూ ‘వారణాసి’ సినిమాని ప్రచారం చేయనున్నట్టు తెలుస్తోంది. మహేశ్‌బాబు కథానాయకుడిగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తున్నారు. ఇటీవలే ఓ పాటని తెరకెక్కించారు. మే తొలి వారం నుంచి హైదరాబాద్‌లోనే కొత్త షెడ్యూల్ చిత్రీకరణ ప్రారంభం అవుతుంది. కథానాయకుడు మహేశ్ ఇతర తారాగణంపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కించనున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

## 3 ఇడియట్స్ సీక్వెల్



సినీప్రియుల్ని విశేషంగా ఆకట్టుకుని.. యువతలో మంచి క్రేజ్‌ను సొంతం చేసుకుంది హిందీ చిత్రం ‘3 ఇడియట్స్’. ఎప్పట్నుంచో ఈ సినిమాకి సీక్వెల్ రాబోతుందనే ప్రచారం జరుగుతోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమిర్ దీని గురించి మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్ట్‌పై దర్శకుడు రాజ్‌కుమార్ హిరాణీ పనిచేస్తున్నారని ప్రస్తుతం పూర్వ నిర్మాణ దశలో ఉందని స్పష్టం చేశారు. “రాజ్ ప్రస్తుతం ‘3 ఇడియట్స్’ సీక్వెల్‌పై పనిచేస్తున్నారు. నేను కథ విన్నాను. అద్భుతంగా ఉంది. స్క్రీన్ ప్లేకి ఇంకా మెరుగులు దిద్దాల్సి ఉంది. ఈ సీక్వెల్‌లో మొదటి చిత్రంలోని కామెడీని కోల్పోకుండా.. పదేళ్ల తర్వాత పాత్రల్లో వచ్చిన మార్పుల నేపథ్యంలో కథ రూపొందనుంద”ని అన్నారు. తిరిగి ఇందులో ఆయన పాత్రను పోషించడానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాని తెలిపారు. 2009లో విడుదలైన ‘3 ఇడియట్స్’ సినిమాలో ఆమిర్, ఆర్.మాధవన్, శర్మన్ జోషి, కరీనా కపూర్ నటించారు. దాదాసాహెబ్ ఫాల్కే జీవిత చరిత్ర ఆధారంగా హిరాణీతో తాను చేయబోయే చిత్రం స్క్రిప్ట్ సమస్యల కారణంగా వాయిదా పడిందని చెప్పారు ఆమిర్.



## సక్సెస్ అయిన వాళ్లంతా రిజెక్ట్ అయిన వాళ్లే..- పూరి జగన్నాథ్

తిరస్కరణకు గురైనప్పుడల్లా మనలో పట్టుదల పెరగాలని దర్శకుడు పూరి జగన్నాథ్ అన్నారు. తాజాగా పూరి మ్యూజింగ్స్‌లో ఆయన ఈ అంశంపై మాట్లాడారు.“తిరస్కరణను స్వీకరించినప్పుడు జీవితం ముందుకుసాగుతుంది. రిజెక్షన్ అనేది సహజం. అది ఒక ఉద్యోగ అవకాశం కావచ్చు, ఒక సంబంధం కావచ్చు లేదంటే మీరు ఎంతో ఆశించిన కల కావచ్చు. రిజెక్షన్ ఎదురైనప్పుడు గుండె బరువెక్కిపోతుంది. నీరసం వస్తుంది. వాటిని పట్టించుకోకుండా ముందుకుసాగాలి. ఒక కొత్త ప్రారంభంలా భావించాలి. ఎవరో మిమ్మల్ని కాదన్నంత మాత్రాన మీ విలువేమీ తగ్గిపోదు. అంతకంటే మంచి అవకాశం మీకు రావచ్చేమో ఎవరికి తెలుసు”.“తిరస్కరణ ఒక అవకాశం. ఎవరైనా మిమ్మల్ని రిజెక్ట్ చేస్తే దాన్ని ఓ అవకాశంలా భావించండి. లైఫ్‌లో సక్సెస్ అయిన ఎంతోమంది ఒకప్పుడు రిజెక్ట్ అయినవాళ్లే. మనం ఎన్నిసార్లు రిజెక్ట్ అయితే అంత పట్టుదలతో పనిచేయాలి. ఒక్కోసారి మన నుంచి సాయం పొందినవారు కూడా మనల్ని చులకనగా చూస్తారు. అప్పుడు ఇంకా బాధగా ఉంటుంది. అలాంటి సందర్భంలో మరింత బలంగా ముందుకువెళ్లాలి. మీరు ఏమైనా తప్పు చేశారేమో చెక్ చేసుకోండి. ఏవైనా లోపాలు ఉంటే సరిదిద్దుకోండి. టాలెంట్ మీ దగ్గర ఉంటే మిమ్మల్ని ఎవరూ ఆపలేరు. రిజెక్ట్ అయిన ప్రతిసారి మీరు ఒక్కో మెట్టు ఎక్కేలా మీ టాలెంట్‌ని పెంచుకోండి. ఒక తలుపు మూసుకుంటే ఇంకో తలుపు తెరుచుకుంటుంది. ఒక్కరు కాదు.. మిమ్మల్ని 100 మంది కాదన్నా కుంగిపోకూడదు. కొంతమంది మనల్ని అవమానించి మరి రిజెక్ట్ చేస్తారు. అయినా సరే పట్టించుకోవద్దు. మనం అనుకున్న దానికంటే ఇంకా ఎత్తుకు ఎదుగుతామేమో ఎవరు చెప్పగలరు..” అని పూరి అన్నారు.

## ‘టాక్సిక్’ మరోసారి వాయిదా.. యశ్ పోస్ట్




యశ్ కథానాయకుడిగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న పాన్ ఇండియా చిత్రం ‘టాక్సిక్’ దీని విడుదల మరోసారి వాయిదా పడింది. ఇది జూన్ 4న విడుదల కావాల్సి ఉండగా ఆ తేదీకి రావడం లేదని యశ్ పోస్ట్ పెట్టారు. గ్లోబల్ మార్కెట్‌ను దృష్టిలోపెట్టుకుని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయిందని ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి రిలీజ్ చేయాలనే ఇప్పుడు వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు.

“కొన్ని ప్రాజెక్ట్‌లు మనల్ని సినిమాతో ప్రేమలో పడేలా చేస్తాయి. ‘టాక్సిక్’ నాకు అలాంటి ఒక ప్రయాణమే. ఇటీవల సినిమాకాన్‌లో ఈ చిత్రానికి వచ్చిన స్పందన చూసిన తర్వాత మా నమ్మకం మరింత పెరిగింది. దీని షూటింగ్ మొత్తం పూర్తయింది. ఓవర్సీస్ హక్కుల ప్రక్రియలో ఉన్నాం. అందుకే విడుదల తేదీని మార్చాల్సి వచ్చింది. త్వరలోనే ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి విడుదలయ్యేలా కొత్త తేదీని ప్రకటిస్తాం. నటుడిగా, నిర్మాతగా భారతీయ చిత్ర పరిశ్రమ గర్వపడే లాంటి చిత్రం చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను. కొన్ని కథలకు ఓపిక అవసరం. మీకు అద్భుతమైన సినిమాను అందిస్తామని మాట ఇస్తున్నా” అని యశ్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

మొదట ఈ సినిమాను మార్చి 19న విడుదల చేయాలని భావించారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల దృష్ట్యా జూన్ 4కు వాయిదా వేశారు. ఇప్పుడు గ్లోబల్ స్థాయిలో ఒకేసారి విడుదల చేయడం కోసం మరోసారి వాయిదా వేశారు.

## అప్పుడు మానసికంగా కుంగిపోయాను

ఈ ఏడాది ప్రారంభంలోనే ‘రాజాసాబ్’ చిత్రంతో తెరపై సందడి చేసింది కథానాయిక మాళవిక మోహనన్. ప్రస్తుతం ‘సర్దార్ 2’, ‘పాకెట్ నోవెల్’ లాంటి చిత్రాలతో బిజీగా గడుపుతోంది తార. తాజాగా ఆమె ఇన్‌స్టా వేదికగా అభిమానులతో ముచ్చటించింది. ఇందులో భాగంగానే ఆమెను ‘మీరు చివరి సారిగా ఎప్పుడు, ఎందుకు కన్నీళ్లు పెట్టుకున్నార’ని ఓ అభిమాని ప్రశ్నించారు. దీనికి మాళవిక బదులిస్తూ.. “గత నెల పనిమీద చెన్నైలో ఉన్నాను. చాలా రోజులు అక్కడే ఉండాల్సి వచ్చింది. నాతో పాటు ఉండే బృందం మంచి వాళ్లే అయినప్పటికీ.. ఇంటికి, కుటుంబానికి, ప్రియమైన వారికి దూరంగా ఉండటం వల్ల ఒంటరితనంగా అనిపించింది. రోజంతా సెట్లో గడిచిపోయిన తర్వాత హోటల్‌కి తిరిగి వచ్చినప్పుడు మాట్లాడటానికి ఎవరూ లేకపోవడం, పూర్తిగా నిశ్శబ్దంగా ఉండేది. ఒకానొక సమయంలో అది నన్ను మానసికంగా కుంగదీయడం, నాపై ప్రభావం చూపించడం నాకు స్పష్టంగా తెలిసింది. ఎలాంటి కారణం లేకుండానే తరచుగా ఏడ్చేదాన్ని” అని అంది. ‘పాకెట్ నోవెల్’లో విజయ్‌సేతుపతితో కలిసి నటించడం గురించి మాట్లాడుతూ.. “ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇందులో విజయ్‌తో కలిసి పనిచేయడం నిజంగా ఓ గొప్ప అనుభవం. నేను ఈ చిత్ర విడుదల గురించి ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా” అని చెప్పుకొచ్చింది మాళవిక.



## ఎంఈఓ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి.రమేష్ బాబును ఘనంగా సత్కరించిన ప్రజాసంఘాల నాయకులు







**జనసముద్రంన్యూస్, దుర్గి, ఏప్రిల్ 29 ;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని దుర్గి మండల విద్యాశాఖ అధికారిగా (ఎంఈఓ -1) నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి. రమేష్ బాబును బుధవారం దుర్గి మండల విద్యాశాఖ కార్యాలయం నందు పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి ఆయనకుహృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. యంగ్ డైనమిక్ ఆఫీసర్ విద్యావేత్త పి.రమేష్ బాబు దుర్గి మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టటం సంతోషంగా ఉందని అన్నారు.

మండలంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల హాజరు శాతం పెంపునకు, బోధన నాణ్యత మెరుగుదలపై, ఉపాధ్యాయుల సిబ్బంది కొరతను, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేయాలని రాబోయే విద్యా సంవత్సరంలో ,మండలాన్ని జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో ఉండే విధంగా విద్యా ప్రమాణాలు పెంచి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చి దిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాడని అన్నారు.

దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరు పోగు చార్జీ నూతనంగా బాధ్యతలు చేపట్టిన రమేష్ బాబుకు అభినందనలు తెలియజేసి మాట్లాడుతూ విద్యా హక్కు చట్టాన్ని సక్రమంగా అమలు జరిగే విధంగా చూడాలని, పేద విద్యార్థులకు అండగా ఉండాలని, పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సీనియర్ నాయకులు, నాగేంద్ర కాటయ్య, మాచర్ల సామేలు, రాయపాటి సుందర్ రావు తదితరులు పాల్గొని ఎంఈఓ కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి రమేష్ బాబు మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికి, పాఠశాలల లోని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనను సన్మానించిన ప్రజా సంఘాల నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పసుపు సారధి లోకేష్ కు శుభాకాంక్షలు..! -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 29**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ కు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయంలో జాతీయ, రాష్ట్ర స్థాయి కమిటీల ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న ఆయన, స్వయంగా మంత్రి లోకేష్ ను కలిసి, అభినందనలు తెలిపారు. యువగళం పాదయాత్ర ద్వారా పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని రేకెత్తించి, పార్టీ అద్భుత విజయంలో కీలక పాత్ర పోషించిన లోకేష్.. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి ఆకాంక్షించారు. అలానే జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఉన్న పార్టీ పదవులకు ప్రమాణస్వీకారం చేసిన పార్టీ నేతలకు ఆయన అభినందనలు తెలియజేశారు.

## ప్రతి బుధవారం స్వచ్ఛ పథం




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 29:**

ప్రతి బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ పథం కార్యక్రమం చేపడుతుందని ఒంటిమిట్ట ఎంపీడీవో సుజాతమ్మ తెలిపారు. స్వచ్ఛ పథం లో భాగంగా బుధవారం ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో మెయిన్ రోడ్డుకు ఇరువైపులా చెత్తాచెదారని తొలగించినట్లు ఎంపీడీవో తెలిపారు.

స్వచ్ఛ పథం లో భాగంగా ప్రజలందరూ విరివిగా ప్రధాన రోడ్లు ఇరువైపులా పారిశుధ్యం పనులు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామపంచాయతీలో స్వచ్ఛ రథం తిరుగుతుందని ప్రజలు తమ పాత సామాన్లను స్వచ్ఛరథంలో అప్పగిస్తే వారికి సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చలపతి కార్యదర్శి దినేష్ గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు

## ఒంటిమిట్టలో కడప ఆర్డిఓ ఆకస్మిక తనిఖీలు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 29:**

ఒంటిమిట్ట మండలంలో జరుగుతున్న రీసర్వే పనులను ఆర్డిఓ మురళి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఒంటిమిట్ట మండలంలోని మంటపల్లె గ్రామ పొలాల్లో జరుగుతున్న రీసర్వే పనులను ఆయన తనిఖీ చేసి సర్వేయర్లకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. రీసర్వే పనులను కొరత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే చేసేటప్పుడు హద్దులు జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ దామోదర్ రెడ్డి రెవిన్యూ



సిబ్బంది పాల్గొన్నారు

## పల్నాడు అభివృద్ధి ప్రదాత ఎంపీ లావుకు శుభాకాంక్షలు..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 29**

పల్నాడు జిల్లా అభివృద్ధి ప్రదాత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పొలిట్ బ్యూరో ఎక్స్ అఫిషియో మెంబర్ గా పదవీ బాధ్యతల ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం మంగళగిరి టీడీపీ కేంద్ర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ, రాష్ట్ర స్థాయి కమిటీల ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న ఆయన, ఎంపీ లావును కలిసి, అభినందనలు తెలియజేశారు. అలానే మరిన్నీ ఉన్నతమైన పదవులు వరించాలని ఆకాంక్షించారు. అంతేకాక ఎంపీ జన్మదినం సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## మాచర్లకు పట్టిన చీడ పిన్నెల్లి సోదర్లు..!

- దమ్ముంటే అవినీతిపై ప్రజా బ్యాలెట్ కు సిద్ధమా..?
- మీడియా సమావేశంలో కూటమి శ్రేణుల ఆగ్రహం..





**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 29**

మాచర్ల కు పట్టిన చీడ, గ్రహణం మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన సోదరులు

వెంకటరామిరెడ్డి అని కూటమి పార్టీల శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. బుధవారం స్థానిక సోసైటీ కాలనీలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్దుర్తి, మాచర్ల రూరల్, పట్టణ పరిధిలోని కూటమి పార్టీల శ్రేణులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కాన్వాయిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పశర్లపాడు గ్రామంలో ఎమ్మెల్యే జూలకంటి కాన్వాయిపై బీరు బాటిల్స్ విసరడం అత్యంత హేయనీయమన్నారు.

సైకో మూకల అఘాయిత్యాలను సహించమని హెచ్చరించారు. నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి పరుగులు పెడుతుంటే, చూసి ఓర్వాలేకే మాచర్ల మాజీ అలజడులు సృష్టిస్తున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి దమ్ము, దైర్యం ఉంటే ఎవరి పాలనలో అకృత్యాలు, అరాచకాలు, అఘాయిత్యాలు, అవినీతి, అక్రమాలు, అక్రమ కేసులు, హత్యలు, దాడులు, దందాలు, భూ దోపిడిలు జరిగాయో మాచర్ల పార్క్ సెంటర్ లో ఏర్పాటు చేసే ప్రజా బ్యాలెట్ కు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. అవినీతికి కేఆర్ఫ్ అడ్రస్ పిన్నెల్లి సోదర్లు అని విమర్శించారు. ల్యాండ్, శ్యాండ్, మైన్, వైన్, గ్రానైట్ వంటి వాటిలో సోదర్లు చేసిన దందాలపై అన్నీ లెక్కలు ఉన్నాయని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా నిలిచిన బ్రహ్మరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే పత్రిక సమావేశంలో అవినీతి ఆరోపణలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. గెలిపించిన ప్రజలను వంచించి వేల కోట్లు దోపిడికి పాల్పడిని గజ దొంగలు పిన్నెల్లి సోదర్లు అని వారు మండిపడ్డారు. శాంతిని కోరుకునే బ్రహ్మానందరెడ్డిని ఒకవైపే చూశారని, మరోవైపు చూడాలని ప్రయత్నించ వద్దు అని హితవు పలికారు. కూటమి ప్రభుత్వంపై, ఎమ్మెల్యే జూలకంటిపై పేటిఎం బ్యాచ్ తో చేయిస్తున్న సోషల్ మీడియా విష ప్రచారంపై తప్పనిసరిగా మూల్యం చెల్లించుకుంటారని తెగేసి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, టీడీపీ రాష్ట్ర నాయకులు కళ్లం రామాంజిరెడ్డి, సీనియర్ నాయకులు సూరే యలమంద, మాచర్ల వాసు, గుండాల శ్రీనివాసరావు, కంభంపాటి అనిల్, కొమెర అనంతరాములు, వజ్రం నాయక్, షేక్ జానీ, కంభంపాటి చంటి, షేక్ మోసిన్, సీతాంజీ, జనసేన యువ నాయకులు లాల్ కిషన్, మంజుల వెంకటేశ్వర్లు, మాచర్ల బాబు, మంజుల పెద్ద అంజి, ముజఫర్, చందు తదితరుల పాల్గొన్నారు.

## మాచర్లలో ఖరీఫ్ 2026 కార్యాచరణ ప్రణాళికపై రైతు సేవా కేంద్రాల సిబ్బందికి శిక్షణ

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 29**

మాచర్ల మండల అభివృద్ధి అధికారి కార్యాలయం నూతన వెలుగు కార్యాలయంలో మాచర్ల సబ్-డివిజన్‌లోని ఐదు మండలాల రైతు సేవా కేంద్రాల సిబ్బందికి ఖరీఫ్ 2026 కార్యాచరణ ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.


ఈ కార్యక్రమంలో మాట్లాడిన జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు రైతు సేవా కేంద్రాల సిబ్బంది గ్రామ కార్యాచరణ ప్రణాళికపై పూర్తి అవగాహన పొందాలని, ప్రతి పంటకు గ్రాస్ వాల్యూ ఎంట్రీలుఎలాచేయాలోతెలుసుకోవాలనిసూచించారు. జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు హనుమంతరావు మాట్లాడుతూ,




రైతులు తప్పనిసరిగా క్రాప్ డైవర్సిఫికేషన్ చేసుకోవాలని, ఎల్ నినో ప్రభావంతో ఎక్కువ నీటి అవసరమైన వరి పంటకు బదులు అపరాలు, మిల్లెట్స్‌వంటిపంటలువేసుకోవాలని ఆహ్వానించారు. మాచర్ల సబ్-డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వి.జగదీశ్వరరెడ్డి మాట్లాడుతూ, ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని రైతులకు సరైన సూచనలు అందించాలని రైతు సేవా కేంద్రాల సిబ్బందిని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు, సహాయ వ్యవసాయ సంచాలకులు హనుమంతరావు, మాచర్ల సహాయ వ్యవసాయ సంచాలకులు వి.జగదీశ్వరరెడ్డి, మాచర్ల మండల వ్యవసాయ అధికారి డి.పాపకుమారి, రెంటచింతల మండల వ్యవసాయ అధికారి లక్ష్మారెడ్డి, దుర్గి మండల వ్యవసాయ అధికారి అమీర్‌రెడ్డి, గురజాల మండల వ్యవసాయ అధికారి పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న యనమల మదన్మోహన్



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 29**

లక్కిరెడ్డిపల్లి మండలం చింతకుంటపల్లికి చెందిన టిడిపి కార్యకర్త గురయ్య గారి ఆహ్వానం మేరకు...గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ ఈ కార్యక్రమంలో చింతకుంటపల్లి బాబు బోనాల ధన, రేవంత్, అబు బాక్సర్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మే 1 నుంచి జనాభా గణన ప్రారంభం

**తూర్పుగోదావరి/ సీతానగరం/ఏప్రియల్ 29/ జనసముద్రం న్యూస్**

భారతదేశ జనాభా గణన-2027 కార్యక్రమంలో భాగంగా, మే 1 నుండి 31 వరకు మొదటి విడత 'ఇండ్ల జాబితా మరియు గణన' ప్రక్రియ నిర్వహించనున్నట్లు ఎమ్మార్వో అంకం శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పనుల కోసం ఇప్పటికే ఎన్యూమరేటర్లను నియమించడం జరిగిందని, ప్రజలందరూ వారికి సరైన వివరాలు అందించి సహకరించాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మండలం ప్రజలను కోరారు.

## నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో సరికొత్త శకం ప్రారంభమైంది

- ఇక తెలుగుదేశం పార్టీ మరింత ఉత్సాహంగా పని చేస్తుంది
- నూతన జాతీయ, రాష్ట్ర కార్యవర్గ కమిటీ ప్రమాణస్వీకారం సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి
- విజయవాడలో ప్రమాణస్వీకారోత్సవానికి హాజరైన దగ్గుపాటి ప్రసాద్

**జనసముద్రం న్యూస్, అనంతపురం, అర్బన్,ఏప్రిల్ 29.**

టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ జాతీయ ప్రధాన కార్యదర్శి కిలారి రాజేష్ , రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి

తెలుగుదేశం పార్టీ నూతన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో కొత్త శకం ప్రారంభమైందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన నూతన కార్యవర్గ కమిటీ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారోత్సవం పండుగ వాతావరణలో సాగింది. ప్రమాణస్వీకారోత్సవం అనంతరం టిడిపి



జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ గారిని, జాతీయ ప్రధాన కార్యదర్శి కిలారి రాజేష్ గారిని, 2వసారి రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన పల్లా శ్రీనివాసరావు గారిని ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

పుష్పగుచ్చాలు అందజేసి, శాలువతో సన్మానం చేశారు. అలాగే అనంతపురం అర్బన్ నియోజవర్గానికి చెందిన పలువురు నేతల రాష్ట్ర కమిటీలో సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో వారికి కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ 252 మందితో పార్టీ నూతన కార్యవర్గం ఏర్పాటు కావడంతో ఒక ఉత్సాహం కనిపిస్తోందన్నారు. గత ఐదేళ్లలో ఎంతో మంది నాయకులు అనేక పోరాటాలు చేసి.. వైసీపీకి ఎదురు నిలబడ్డారన్నారు. ఇందులో వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ గారి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలన్నారు. యువగళం అంటూ ఆయన వేసిన అడుగులు వైసీపీ పతనానికి, టీడీపీ విజయానికి నాంది పలికాయన్నారు. ఆయన నడిచే మార్గమంతా యువతకు నమ్మకం, ప్రజలకు భరోసా కల్పిస్తూ సాగిందన్నారు. కూటమి విజయంలో నారా లోకేష్ గారి పాత్ర చాలా ఉందన్నారు. అధినేతపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన సమయంలో నారా లోకేష్ చూపిన సంయనం, ధైర్యం ఆయన పరిణితికి నిదర్శనమన్నారు. ఆ రోజు ఆయన అంత ధైర్యంగా నిలబడ్డారు కాబట్టే.. పార్టీ మరింత బలంగా మారిందన్నారు. ఇటు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఓ వైపు మంత్రిగా రాష్ట్రానికి విశేషమైన సేవలు అందిస్తూ.. పార్టీని బలోపేతం చేస్తున్నారన్నారు. కార్యకర్తలకు ఒక రాజకీయ పార్టీ ఎలా అండగా ఉండాలో చూపించిన నాయకుడు నారా లోకేష్ అన్నారు. కేవలం వంద రూపాయల సభ్యత్వంతో 5లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వడం అన్నది కార్యకర్తల కుటుంబాలకు ఒక భరోసా కల్పించిందన్నారు. నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో ఇక నుంచి పార్టీ మరింత బలంగా పని చేస్తుందని.. దేశంలోనే టీడీపీ ఒక శక్తిగా మారుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు తెలిపారు..

## పెట్రోల్, డీజిల్ సకాలంలో అందేలా చూడాలని కలెక్టర్ ను కోరిన శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 29;**

ప్రజలకు నిత్యావసరాలైన పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా సకాలంలో అందేలా చూడాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ను మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి కోరారు. ప్రస్తుతం రైతులు ట్రాక్టర్ ల ద్వారా తమ పొలాలను దున్నించు కొని బాగు చేయించే పనిలో నిమగ్నమై ఉంటారని, తాము పండించిన పంటలను గుంటూరు లోని మిర్చి యార్డు కు తీసుకెళ్ళేందుకు లారీలపై ఆధారపడి ఉంటారు, ఇలాంటి సమయంలో డీజిల్ అందకపోతే చాలా ఇబ్బంది పడతారని, కలెక్టర్ చొరవ తీసుకొని డీజిల్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని కలెక్టర్ కృతిక శుక్లా కు విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు. అలాగే తాము నడిపే రమణ చారిటబుల్ సొసైటీ నిధుల కొరత కారణంగా పేద మధ్య తరగతి విద్యార్థులకు తమ సేవా కార్యక్రమాల ద్వారా సకాలంలో అందించే సేవలను అందజేసేలా, ఇందుకొరకు దాతలు ముందు కొచ్చి తమకు తోచినంత నిధులు సహకరిస్తే విద్యార్థులను ఆదుకొని మరింత ముందుకు వెళ్తామని చెప్పారు. మరిన్ని వివరాలకు నవులూరి శివారెడ్డి, రమణ



నవులూరి శివారెడ్డి.

చారిటబుల్‌సొసైటీ, 9761088999 సంప్రదించగలరని కోరుతున్నారు.

# ఒంటిమిట్టలో పెట్రోల్ బంకును తనిఖీ చేసిన కడప ఆర్డీవో మురళి



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 29:**
ఒంటిమిట్టలోని పెట్రోల్ బంకులు బుధవారం కడప ఆర్డీవో మురళి తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు డీజిల్, పెట్రోల్ కొరత లేకుండా చూడాలన్నారు. వాటర్ బాటిల్లకు క్యాన్లకు పెట్రోల్, డీజిల్ పట్టకూడదని పెట్రోల్ బంక్ నిర్వాహకులను ఆదేశించారు. పెట్రోల్ డీజిల్ బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# గంగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీపీ సుదర్శన్ రెడ్డి



**జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 29:**
లక్కిరెడ్డిపల్లి మండలం , దీన్నేపాడు నరసింహరాజుగారి పల్లి కు చెందిన గంగరాజు కుమారుడు ఆనందరాజు ఇటీవల మృతి చెందిన కారణంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆనంద్ రాజు కు నివాళులర్పించిన లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి , దీన్నేపాటి గజేంద్ర రెడ్డి
ఈ కార్యక్రమంలో సుబ్బరాజు, యస్ మహమ్మద్ రఫీ,పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమంతం కార్యక్రమంలో రమేష్ కుమార్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 29**
లక్కిరెడ్డిపల్లి వైస్ ఎంపీపీ సమరసింహారెడ్డి సతీమణి శ్రీమతి ప్రియాంక శ్రీమంత ఫంక్షన్లో వైఎస్ఆర్సిపి హిందూపురం పార్లమెంట్ పరిశీలకుడు రెడ్డప్పగారి రమేష్ కుమార్ రెడ్డి వారితోపాటు కాలాడే ప్రభాకర్ రెడ్డి , ఎర్రం రెడ్డి ,దీన్నేపాటి గజేంద్ర రెడ్డి , సయ్యద్ అమీర్ ,యస్ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం...
# శిక్షణా తరగతుల్లో గోపాలపురం ఎమ్మెల్యే వెంకటరాజు.



శిక్షణ ఇస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 29 ద్వారకా తిరుమల ప్రతినిధి.**
మంగళగిరిలో బుధవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జాతీయ మరియు రాష్ట్ర స్థాయి నాయకత్వానికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ముఖ్య అతిథిగా హాజరై, నూతన నాయకులకు రాజకీయ మెళకువలు , బాధ్యతలపై దిశానిర్దేశం చేశారు.ప్రజా క్షేత్రంలో నాయకులు ఎలా వ్యవహరించాలి, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి ఎలా తీసుకెళ్లాలి అనే అంశాలపై ఎమ్మెల్యే వెంకటరాజు క్షుణ్ణంగా వివరించారు.జాతీయ స్థాయి విధానాలను రాష్ట్ర స్థాయిలో అమలు చేయడంలోనూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలోనూ నూతన నాయకత్వం వహించాల్సిన పాత్రను ఆయన స్పష్టం చేశారు. బాధ్యతలు స్వీకరించిన నాయకులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని, నియోజకవర్గాల అభివృద్ధిలో క్రియాశీలకంగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ శిక్షణా శిబిరంలో బాధ్యతలు చేపట్టిన పలువురు యువ మరియు అనుభవజ్ఞులైన నాయకులు పాల్గొన్నారు. మద్దిపాటి వెంకటరాజు అనుభవం, వారి సూచనలు తమకు భవిష్యత్తులో ఎంతో మార్గదర్శకంగా ఉంటాయని ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయపడ్డారు.

# భక్తప్రహ్లాద పీఠం శ్రీ మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి శోభాయాత్ర



**జన సముద్రంన్యూస్ ఏప్రిల్ 30సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అల్వాల రవికుమార్.**
రామాలయంలో మురళి స్వామి గురుస్వామి ఆధ్వర్యంలో స్వాములందరూ మట్టపల్లికి పాదయాత్రగా బయలుదేరినారు.
ఈ కార్యక్రమంలో లక్కా వెంకన్న నాగరాజు గోపి సతీష్ గణపతి నరేందర్ అయ్యప్ప జయకృష్ణ మనీ మనోజ్ వినయ్ ఈ కార్యక్రమంలో 50 మంది స్వాములు పాదయాత్రగా బయలుదేరినారు.

# ద్వారకాతిరుమల గ్రంథాలయంలో విజ్ఞాన గని..విద్యార్థులకు కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 29 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ద్వారకాతిరుమల శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 40 రోజుల వేసవి విజ్ఞాన శిబిరం (సమ్మర్ క్యాంప్) బుధవారం అత్యంత ఉత్సాహంగా కొనసాగింది. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి గ్రంథాలయ వేదికగా నిలుస్తోందని ఈ సందర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు.
నేటి తరగతుల్లో భాగంగా అశోక్ మాస్టర్ విద్యార్థులకు ఆసక్తికరమైన నీతి కథలను బోధించారు. కథల ద్వారా నైతిక విలువలను అలవర్చుకోవాలని ఆయన సూచించారు. అనంతరం శ్రీవల్లి టీచర్ విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ (సాధారణ పరిజ్ఞానం) అంశాలపై అవగాహన కల్పించి, సమకాలీన అంశాల పట్ల ఆసక్తిని పెంపొందించారు.
శిక్షణా ఫౌండేషన్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ట్రైనీ మాస్టర్ బుజ్జిబాబు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు కంప్యూటర్ ఫండమెంటల్స్‌పై అవగాహన కల్పించారు. నేటి డిజిటల్ యుగంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. దీనితో పాటు విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్‌పై ప్రత్యేక వీడియోలను ప్రదర్శించి, ఆంగ్ల భాషా నైపుణ్యాలను మెరుగుపరుచుకునే విధానాలను వివరించారు.
ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి యన్.సి.హెచ్. రామకృష్ణతో పాటు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
వేసవి సెలవులను ఇలా విజ్ఞానదాయకంగా గడపడం పట్ల విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# వివాహ వేడుకల్లో గడికోట మోహన్ రెడ్డి, మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 29**
లక్కిరెడ్డిపల్లి మండలం కోణంపేట గ్రామం, సి వడేపల్లి కృష్ణ కుమారుడు వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి ఎంపీపీ మద్దిరెవుల సుదర్శన్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమంలో,మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టు మృతిపై విచారణ జరపాలి హంతకులను కఠినంగా. శిక్షించాలని




**జనసముద్రం న్యూస్ 29/04/2026**
ఆమడగూరు మండలపాత్రికేయులు.ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి హత్యను నిరసిస్తూ తహసిల్దార్ మారుతి ప్రకాష్ కి వినతి పత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా పాత్రికేయులు లు మాట్లాడుతూ
వి.కోట మండల కేంద్రంలో ఆంధ్రజ్యోతి జర్నలిస్టుగా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డి అవినీతి, వార్తలు ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురించిన నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజామున వాకింగ్ చేస్తున్న సమయంలో అతి దారుణంగా కిరతకంగా కొంతమంది ఎర్రచందనం మాఫియా మరియురౌడీ మూకలు కలిసి తరిమి, కత్తులతో నరికి అతి దారుణంగా హత్య చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్లేనన్నారు. ఆంధ్రజ్యోతి ఉదయగిరి జగన్ పై జరిగిన దాడిని ఆమడగూరు. మండల పాత్రికేయులు తీవ్రంగా ఖండించారు. జరిగిన ఈ హత్యాకాండను నిరసిస్తూ ఆమడగూరు. మండల కేంద్రంలో తహశీల్దార్ మారుతి ప్రకాష్ లకు బుధవారం మండల పాత్రికేయ బృందం వినతిపత్రంఅందజేశారు.
జగన్ హత్యకు నిరసనగా ఆందోళన చేపట్టారు.ఈ ఆందోళనలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండించాలని, దాడులపై ప్రభుత్వం ప్రత్యేక చట్టాలను ఏర్పాటు చేయాలన్నారు.
ప్రజాస్వామ్యంలో ఫోర్త్ పిల్లర్ గా ఉన్న పాత్రికేయులను హత్య చేసిన దుండవులను ప్రభుత్వం కట్టిన చర్యలు తీసుకోవాలి ఆయన డిమాండ్ చేశారు. నిత్యం ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేసి అవినీతి అక్రమాలను వెలికి తీసిన జగన్ హత్య చేయడన్ని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలని డిమాండ్ చేశారు. అలాగే మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఐఇవ్వాలని, ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు చంద్రశేఖర్ రమేష. ఉత్తప్ప నరసింహులు గంగాధర రమణ రవి చంద్ర సోము శేఖర్. శీనా సురేష్ ఎస్ నరసింహులు రామానుజులు నాగరాజుతదితరులు పాల్గొన్నారు...

# వీధి కుక్కల దాడిలో 40 గొర్రెలుమృతి, రైతుకు భారీనష్టం



**రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 29**
అన్నమయ్య జిల్లా రామాపురం మండలం సరస్వతిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని హరిజనవాడలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పిల్లిండ్ల ఆంజనేయులు కుటుంబానికి చెందిన గొర్రెల మందపై వీధి కుక్కల గుంపు దాడిచేసి సుమారు 40 గొర్రెలను చంపివేసింది.
గ్రామస్తుల సమాచారం మేరకు ఈ ఘటన రాత్రి సమయంలో జరిగింది. ఒక్కసారిగా కుక్కల గుంపు గొర్రెల మందపై దాడి చేయడంతో పశువులు తీవ్రంగా గాయపడి మృతి చెందాయి. ఉదయం రైతులు గమనించే సరికి 40 గొర్రెలు చనిపోయినట్లు గుర్తించారు.ఈ ఘటనలో గొర్రెల యజమాని పిల్లిండ్ల ఆంజనేయులకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. మృతి చెందిన గొర్రెల విలువ సుమారు రూ. 4 లక్షల నుండి రూ. 5 లక్షల వరకు ఉంటుందని బాధితుడు వాపోయాడు.ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో వీధికుక్కల దాడులు పెరుగుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరుసగా పశువులపై దాడులు జరుగుతుండటంతో తమ జీవనోపాధి ప్రమాదంలో పడుతోందని వారు చెబుతున్నారు.
ఈ ఘటనపై గ్రామస్తులు సంబంధిత అధికారులకు సమాచారం అందించి, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సంఘటనా స్థలాన్ని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం అన్నమయ్య జిల్లా కార్యదర్శి వంగమల్ల రంగారెడ్డి సందర్శించి బాధితులతో మాట్లాడి జరిగిన విషయం తెలుసుకోవడమైనది.సంఘటనపై రంగారెడ్డి స్పందిస్తూ పేదరైతులకు ఇది కోలుకోలేని దెబ్బ అన్నారు.ఈ దారుణ సంఘటనను మంత్రి రాంప్రసాద్ రెడ్డి, అన్నమయ్య జిల్లా కలెక్టరుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరుగునట్లు చూస్తామన్నారు. స్థానిక అధికారులు పూర్తినష్టాన్ని నివేదికలు తయారుచేసి పైఅధికారులకు పంపాలని, అలాగే బాధిత రైతుకు తక్షణ నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అన్నయ్య, కదిరప్ప, బాబు,చిన్నప్ప,నాగులయ్య, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోండి.. యనమల మదన్ మోహన్






**లక్కిరెడ్డిపల్లి.. జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 29**
లక్కిరెడ్డిపల్లి మండలంలో వేసవిదృష్ట నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రెడ్డయ్య కు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యనుమల మదన్ మోహన్ సూచించారు.
ఈ సందర్భంగా యనుమల మదనమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర రవాణా, యువజన &క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి అనేక గ్రామాల్లో సొంత నిధులతో బోర్లు వేపిచ్చి మోటర్లు ఏర్పాటు చేసి అనేక గ్రామాలకు త్రాగు నీటి సమస్య లేకుండా చేశారన్నారు. అంతేకాకుండా ప్రతి పల్లెకు వెలుగుల్లు ప్రాజెక్టు నుండి కాలువల ద్వారా నీటిని పంపి వేసవిలో ప్రతి చెరువును సాగునీటికి మరియు పండ్ల తోటల పెంపకానికి సరిపెడేలా నింపారన్నారు. వేసవి లో ఇంకా ఎక్కడైనా నీటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే మంత్రి సోదరులతో మాట్లాడి ఆయా గ్రామాలకి నీటి ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయడం జరుగుతుందని మండలంలో ఎక్కడ నీటి సమస్య లేకుండా ప్రజలకు అందుబాటులో నీటి ఉంచాలని తెలిపారు. అదేవిధంగా పశువుల కొరకు నీటిని గ్రామాల్లో ఏర్పాటు చేసిన నీటి తొట్లలో ప్రతిరోజు ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, సెల్లు శ్రీనివాస్ యాదవ్, కిట్టు, సర్పంచ్ లక్ష్మనారాయణ, సర్పంచ్ కేశవులు,రవిశంకర్ రాయల్, డీలర్ అన్వర్, మండ్ల రామాంజనేయులు, చింతకుంటపల్లి బాబు, నసిరుద్దీన్, మల్లీ, ఆర్కే హేమంత్, గంట వెంకట కృష్ణయ్య, బోనాల దాన, కావలి ఆంజనేయులు, వొట్టికళ్ల వెంకటరమణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టు మృతిపై విచారణ జరపాలి హంతకులను కఠినంగా. శిక్షించాలీ




**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు ఏప్రిల్ 29**
ఎమ్మిగనూరులో ఏపీయూడబ్ల్యూజే నాయకులు శ్రీనివాస్ నాయుడు ,పరమేశ్వర్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్ మోహన్ రెడ్డి హత్యను నిరసిస్తూ తహసిల్దార్ శ్రీనివాసులు కి వినతి పత్రం సమర్పించారు.
**ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే నాయకులు మాట్లాడుతూ...!**
వి.కోట మండల కేంద్రంలో ఆంధ్రజ్యోతి జర్నలిస్టుగా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డి అవినీతి, వార్తలు ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురించిన నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజామున వాకింగ్ చేస్తున్న సమయంలో అతి దారుణంగా కిరతకంగా కొంతమంది ఎర్రచందనం మాఫియా మరియు రౌడీ మూకలు కలిసి తరిమి, కత్తులతో నరికి అతి దారుణంగా హత్య చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్లేనన్నారు. ఆంధ్రజ్యోతి రిపోర్టర్ ఉదయగిరి జగన్ పై జరిగిన దాడిని ఎమ్మిగనూరు ఏపీయుడబ్ల్యూజే నాయకులు తీవ్రంగా ఖండించారు.
జరిగిన ఈ హత్యాకాండను నిరసిస్తూ ఎమ్మిగనూరు మండల కేంద్రంలో తహశీల్దార్ శ్రీనివాసులు కు బుధవారం పట్టణ ఏపీయూడబ్ల్యూజే బృందం వినతిపత్రం అందజేశారు. జగన్ హత్యకు నిరసనగా పాత తహసిల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు.
ఈ ఆందోళనలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండించాలని, తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ, ఈ దాడులపై ప్రభుత్వం ప్రత్యేక చట్టాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభంగా ఉన్న పాత్రికేయులను హత్య చేసిన దుండవులను ప్రభుత్వం కట్టిన చర్యలు తీసుకోవాలి అని వారు డిమాండ్ చేశారు. నిత్యం ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేసి అవినీతి అక్రమాలను వెలికి తీసిన రిపోర్టర్ జగన్ మోహన్ రెడ్డినీ హత్య చేయడాన్నీ ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలని డిమాండ్ చేశారు. అలాగే మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, అలాగే ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు...